# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 24, జనవరి 2025 16 పేజీలు


## కేంద్ర మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు



కలెక్టర్ పమేలా సత్పతి

9లో..




2లో..

# అపార్ నమోదులో అవస్థలు

- ఆధార్ కార్డులలో తప్పుల మార్పులపై విద్యార్థుల అవస్థలు
- ఇప్పటికీ హై స్కూల్ వరకు 40 శాతం అపార్ నమోదు
- ఇంటర్ విద్యార్థులది 20 శాతం నమోదు
- విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని పొందుపరుస్తున్న వైనం
- అపార్ నమోదులో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా రెండవ స్థానం
- అపార్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలంటున్న అధికారులు

**ఇంటర్ విద్యార్థులలో ఎస్ ఎస్ మెమోలో ఆధార్ కార్డులో వివరాలు ఒకే విధంగా ఉండాలి**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను మరింత పటిష్ట పరిచే దిశగా విద్యార్థుల వివరాల ను అపార్ లో నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది . ప్రతి విద్యార్థికి ఆధార్ కార్డు తప్పనిసరి చేసిన ప్రభుత్వం తిరిగి అపార్ ఐడి కార్డుల నమోదు ప్రక్రియను ప్రారంభించింది. విద్యార్థుల సమగ్ర సమాచారాన్ని అపార్ ఐడి కార్డులో పొందుపరచనున్నారు. 2005లో ఆధార్ కార్డులను అప్పటికేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. బ్యాంకు ఖాతా మొదలుకొని ప్రభుత్వ పథకాలను పొందేందుకు ఆధార్ తప్పనిసరి చేసిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలో ఆధార్ కార్డుకు ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. విదేశాలకు వెళ్లేందుకు వీసా కావాలన్నా పొందేందుకు ఆధార్ కార్డు లను చూపించక తప్పలేదు.





## పోలీస్ అధికారితో.. సాబిర్ అలీ మాట్లాడిన తీరును.. తప్పుపడుతున్న ప్రజాస్వామ్యవాదులు..

**షేక్ సాబిర్ అలీ నుండి స్పై కెమెరా స్వాధీనం చేసుకున్న ఎస్‌బి అధికారులు..?**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: నేటి ఆధునిక సమాజంలో అందులో పోలీస్ లేని సమాజాన్ని ఒక్క నిమిషం పాటు చూడలేమని, అది ఊహించుకుంటేనే ఒక పీడకళగా ఉంటుందని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజికవర్గాలు గొంతెత్తి చాటుతున్నాయి. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉన్న భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో 140 కోట్ల ప్రజలందరికి రాజ్యాంగం ఒకే చట్టం, ఒకే న్యాయం సర్వకాల సర్వ వ్యవస్థల యందు వర్తిస్తు ఉంటుంది.అలాంటిది సామాజిక కార్యకర్తగా చెప్పుకుంటున్న కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో కొత్తపల్లికి చెందిన షేక్ సాబిర్ అలీ ఒక పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌తో సెల్ ఫోన్‌లో రెండు రోజుల క్రితం మాట్లాడిన తీరు..

2లో..

- నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- పదవులొస్తాయి పోతాయి అభివృద్ధే శాశ్వతం
- నేడు కరీంనగర్ కు కేంద్ర మంత్రి ఖట్టర్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



## కరీంనగర్‌లో రాజకీయ విమర్శలు చేయను

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి, పోతుంటాయని, కానీ చేసిన అభివృద్ధే శాశ్వతంగా నిలిచిపోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇకపై తాను రాజకీయ విమర్శలు చేయదల్చుకోలేదన్నారు. జెండా, ఎజెండాలను పక్కనపెట్టి అభివృద్ధే ధ్యేయంగా అన్ని పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తానన్నారు. గురువారం కరీంనగర్ లో ఎమ్మెల్యే గంగుల, మేయర్ సునీల్ రావుతో కలిసి 14 వ డివిజన్ లో...

9 లో..



16లో..

## అర్హులైన పేదలకు ఇచ్చిన హామీలు దక్కేదాకా మా పోరాటం కొనసాగుతుంది

**గ్రామసభల్లో తేల్చి చెప్పిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సర కాలంగా అనాలోచిత విధానాలతో, ముందు, వెనుక చూడకుండా మొదటి నుండి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతూ, రాష్ట్ర ప్రజానీకానికి తప్పుదారి పట్టించి, అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆనాడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ఈ రోజు వరకు..

# అపార్ నమోదులో అవస్థలు

మొదటి పేజి తరువాయి..

ఈ క్రమంలో ఆధార్ పై తప్పులు ఉంటే ఎంతోమంది మీసేవ కేంద్రాల వద్దకు వెళ్లి సరి చేయించుకున్నారు. జన్మించిన తేదీ, పేర్లు, అడ్రస్సు తప్పులు గా ఉంటే మీ సేవా కేంద్రాల్లో ఆధార్ కార్డు పై సరి చేయించారు. ప్రస్తుతం ప్రభుత్వాలు అపార్ ఐడి కార్డుల నమోదు ప్రక్రియను ప్రారంభించడంతో జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు అపార్ ఐడి కార్డుల నమోదు కొనసాగుతుంది. ఇంటర్మీడియట్ కళాశాలలో మాత్రం కొంచెం నెమ్మదిగా అపార్ నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. జగిత్యాల జిల్లాలో హై స్కూలు వరకు 40 శాతం అపార్ నమోదు అయినట్లు సమాచారం. సంబంధిత అధికారులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేస్తూ యుద్ధ ప్రాతిపదికపై అపార్ నమోదు చేయించాలని ఆదేశిస్తున్నారు. దీంతో ఉపాధ్యాయులు అపార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేశారు. నూతన విద్యా విధానంలో భాగంగా దేశవ్యాప్తంగా నర్సరీ చదువుతున్న విద్యార్థుల నుండి ఇంటర్ విద్యార్థుల వరకు అపార్ ఐడీలను అందజేసేందుకు 2020లో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు సంబంధించి పూర్తి వివరాలు ఇందులో ఉంటాయి. విద్యార్థుల తల్లిదండ్రుల అనుమతి తీసుకొని వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. తల్లిదండ్రులు ధ్రువీకరిస్తూ సంతకం కూడా చేయాలి. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కార్డు నెంబర్లు కేంద్ర రాష్ట్ర విద్యాశాఖల వెబ్సైట్లో నమోదు చేస్తారు. ఒక పాఠశాల నుండి మరొక పాఠశాలకు మారినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ప్రస్తుతము విద్యార్థులు చదువుతున్న పాఠశాల నుండి మరో పాఠశాలకు వెళ్లడంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. అపార్ తో అలాంటి సమస్యలు ఉండవని భావిస్తున్నారు. విద్యార్థులు ఆయా పాఠశాలలో, కళాశాలలో ఉపకార వేతనాలను పొందుతారు. ఒక పాఠశాల నుండి మరొక పాఠశాలకు మారుతూ ఉంటారు. ఉద్యోగాల భర్తీ సమయంలో విదేశాలకు వెళ్లిన అపార్ కార్డు ఆధారంగా సమాచారం తెలుసుకోవచ్చు. ప్రస్తుతము అపార్ నమోదు కొనసాగుతున్నప్పటికీ పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. విద్యార్థుల వివరాలు నమోదు చేస్తున్నప్పటికీ అనుకున్న సమయానికి పూర్తి కావడం లేదు. పాఠశాలలో విద్యార్థులు చేరిన సమయంలో అడ్మిషన్ రిజిస్టర్లు విద్యార్థుల వివరాలు ఆధార్ కార్డు లోనివి ఒకే విధంగా ఉంటేనే అపార్ నంబరు వస్తుంది. లేనిపక్షంలో వెబ్సైట్లో నమోదు కావడం లేదు. దీంతో సమస్యలు ఏర్పడుతున్నాయి. పాఠశాల అడ్మిషన్ రిజిస్టర్ లో ఉన్న విధంగా ఆధార్ కార్డులో సవరణలు చేసుకోవలసి వస్తుంది ప్రస్తుతం పాఠశాలల్లో సమాచారాన్ని వివరాలను మార్చటానికి అవకాశం లేదు. వివరాలను మార్చుకునేందుకు మీసేవ కేంద్రాల చుట్టూ విద్యార్థులు తల్లిదండ్రులు తిరుగుతున్నారు. ఆధార్ కార్డులో మార్పులు చేసుకొని కొత్త కార్డులు రావడానికి సమయం ఎక్కువగా పడుతుంది ఒక్కసారి అపార్లో వివరాలు నమోదు అవుతే తిరిగి మార్చుకునే అవకాశం ఉండదు. జగిత్యాల జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఇప్పటికే నలభై శాతం అపార్ నమోదు చేయగా జూనియర్ కళాశాలలో నమోదు ప్రక్రియ కొంతమంది కోడిగా కొనసాగుతోంది. దీంతో కొంత నత్త నడకన అపార్ నమోదు జరుగుతుంది. పలు సమస్యలు ఉత్పన్నం అవుతున్న కారణంగా నమోదులో కొంత ఆలస్యం కావడం జరుగుతుంది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు పాఠశాల అడ్మిషన్లు ఒక రకం ఆధార్ కార్డులలో ఒక రకం ఉండడం చేత కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జగిత్యాల జిల్లాలో సుమారు1100,పాఠశాలల్లో, సుమారు 1,65,000 మంది విద్యార్థులు ఉన్నారు. ఇప్పటివరకు 40 శాతం వరకు వరకు నమోదు జరిగింది. రాష్ట్రంలో అపార్ నుఆమోదు జగిత్యాల జిల్లా రెండవ స్థానంలో ఉన్నదని అధికారులు తెలుపుతున్నారు.ఆయా మండల విద్యాశాఖ అధికారులు ప్రధానోపాధ్యాయులపై త్వరగా పూర్తి చేయాలని ఒత్తిడి తెస్తున్నారు. జగిత్యాల జిల్లాలో 380 గ్రామాలు ఉండగా, 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీలో జగిత్యాల కోరుట్ల మెట్టుపల్లి రాయికల్ ధర్మపురి, ఉండగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో అపార్ నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. మండల విద్యాశాఖ అధికారులు, ఎం ఆర్ సి సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ అపార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. ఆధార్ కార్డులో ఉన్న వివరాలు అపారులో నమోదు చేసేటప్పుడు ఇబ్బందులు తలెత్తడంతో జాప్యం జరుగుతుందని ఉపాధ్యాయులు అంటున్నారు. జిల్లాలో కొన్ని ప్రైమరీ అప్పర్ ప్రైమరీ పాఠశాలలలో కంప్యూటర్లు లేకపోవడం చేత విద్యార్థుల అపాఆర్ నమోదు ప్రక్రియను హయా మండల ఎంఆర్ సి కేంద్రాలలో నమోదు చేస్తున్నారు అపార్ నమోదు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడనున్నందున అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కోఆర్డినేటర్ అపార్ నమోదు ప్రక్రియ విజయవంతానికి కలిసికట్టుగా కృషి చేస్తున్నారు.

### అపార్ మోదు కార్యక్రమం రాష్ట్రంలో రెండవ స్థానం

### ఈనెల చివరలో 100 శాతం పూర్తి చేస్తాం

### కే రాము:జగిత్యాల జిల్లా విద్యాధికారి.

జగిత్యాల జిల్లాలోఅపార్ నమోదు కార్యక్రమం త్వరగా పూర్తి చేస్తున్నామని ఇప్పటికీ జిల్లాలో 40 శాతం వరకు నమోదు చేయడం జరిగిందన్నారు రాష్ట్రంలో వరంగల్ మొదటి స్థానంలో ఉంటే జగిత్యాల జిల్లా అపార్ నమోదులో రెండవ స్థానంలో ఉన్నదన్నారు. పాటశాలలలో అడ్మిషన్ రిజిస్టర్ లో పేర్లు ఊరు పేర్లు పుట్టిన తేదీలు ,ఆధార్లో అదే విధంగా లేకపోవడం చేత ఆపా ర్ నమోదు లో డాటా తీసుకోవడం లేదని మళ్లీ ఆధార్లో ఏమైనా తప్పులుంటే సవరణలు చేయాల్సి వస్తుందని అందుకే కొంత ఆలస్యం జరుగుతుందన్నారు. జనవరి 31లోపు అపార్ నమోదు కార్యక్రమం100 శాతం పూర్తి చేస్తామని పేర్కొన్నారు



## గ్రామ సభలు తూ తూ మంత్రంగా కొనసాగుతున్నాయి

బిజెపి సీనియర్ నాయకుడు



**వీణవంక, ప్రభాత వార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగాలని చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభలు తూ తూ మంత్రంగా కొనసాగుతున్నాయని మండల బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు పెద్ది మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ సభల ద్వారా సమయాన్ని వృధా చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో లో వచ్చిన హామీలకు అనుకూలంగా లేకుండా దరఖాస్తులు తీసుకొనే వరకే పరిమితమైందని, గ్రామ సభల్లో ఎంపిక చేయాల్సిన లబ్దిదారులను ప్రకటించకుండా అధికారులు దాట వేశారాన్నారు. నియోజకవర్గానికి 3500 ల ఇండ్లు మంజూరు ఇస్తే ఒక్కొక్క గ్రామానికి 22 ఇండ్లు వస్తున్నాయని అన్నారు. చల్లూరు సభలో 306 అర్హులుగా ప్రకటిస్తే మిగతా వారికి ఎక్కడికెళ్లి తెస్తారని అధికారులను విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు నర్సింహ రాజు, ఆది రెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, శంకర్, హరీష్ తో పాటు అఖిల్, గడ్డం కుమార స్వామి, శ్యామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల జాబ్ మేళాకు విశేష స్పందన

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం జరిగిన దివ్యాంగుల జాబ్ మేళా కు విశేష స్పందన లభించింది. హుజురాబాద్ పరిసర ప్రాంతాల నుండి జాబ్ మేళాకు 146 మంది దివ్యాంగులు హాజరయ్యారు. వారి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి వారి అర్హతలకు అనుగుణంగా ఉద్యోగ కల్పన చేయనున్నారు. జాబ్ మేళాకు 8 కంపెనీలు హాజరై దరఖాస్తు చేసుకున్న 146 మంది నుండి కొంత మందిని ప్రాథమికంగా ఎంపిక చేసుకున్నారు. రెండో విడత ఇంటర్వ్యూ తర్వాత వారికి ఉద్యోగాలు లభించనున్నాయి. కాగా జాబ్ మేళాను హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్య, ఇంచార్జ్ డిడబ్ల్యూఓ సబిత, హుజురాబాద్ సిడిపిఓ ఎం. సుగుణ, సిడిపిఓలు కస్తూరి శ్రీమతి, సూపర్ వైజర్లు పద్మ, రాజేశ్వరి, రమ, శ్యామల, శిరీష, స్వరూప, వివిధ కంపెనీల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీస్ అధికారితో.. సాబిర్ అలీ మాట్లాడిన తీరును.. తప్పుపడుతున్న ప్రజాస్వామ్యవాదులు..

మొదటి పేజి తరువాయి..

అధికారిని పేరు పెట్టి, గెజిటెడ్ ఆఫీసర్‌ను ఏక వచనంతో మాట్లాడిన ఆడియో సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతుండడంతో దానిని విన్న ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద స ంస్థలు సాబిర్ అలీ మాట తీరును తీవ్రంగా ఖండిస్తున్నారు. ఒక నిరుపేద సామాజిక వర్గానికి చెందిన ఒక పోలీస్ అధికారిని, ఒక మైనార్టీ నాయకునిగా పరిచయం పెంచుకుని, ఒకటికి రెండు సార్లు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, తన సొంత పనులు చేసుకుని, ఆ అధికారి మంచితనాన్ని బలహీనతగా పునికి పుచ్చుకున్న సామాజిక కార్యకర్త సాబిర్ అలీ మాట్లాడిన మాటలు, ఎస్సి, ఎస్టి కేసు మాఫీ కోసం 3లక్షల రూపాయల అక్కడ పెట్టనని..? ఇక్కడ పెట్టానని..? వీడియో కెమెరాలో ఆధారాలు ఉన్నాయంటూ ఒకటికి 10మార్లు ఆ పోలీస్ అధికారిని పేరు పెట్టి సంబోదిస్తూ.. ఏయ్.. ఏయ్.. పిట్టకథలు చెప్పకు.. అంటూ ఆ అధికారిని దబాయించే సంభాషణను ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. పోలీస్ అధికారులు తప్పు చేసిన, ఇంక ఆ పై అధికారులు తప్పు చేసిన రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ డిఐజి, ఐజిలాంటి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలే తప్ప.. ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను పదే పదే బ్లాక్ మెయిల్ చేసినట్టుగా సంభాషిచడం, వీడియోలు రీలిజ్ చేస్తానని నొక్కి వక్కానించడం బ్లాక్ చేయడమే కదా అంటున్నారు ప్రజలు. ఈ సంభాషణనుహుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆ పోలీస్ అధికారి వల్ల ఆ సామాజిక కార్యకర్త సాబిర్ అలీకి ఏదైన అన్యాయం జరిగి ఉంటే పై పోలీస్ అధికారులు ఎసిపి, డిసిపి, సిపిలకు అధారాలతో సాబిర్ అలీ ఫిర్యాదు చేయవల్సి ఉండే.. వయస్సులో చిన్నవాడైన సాబిర్ అలీ ఒక సామాజిక కార్యకర్తగా చెప్పకుంటున్న తాను, ఒక పోలీస్ అధికారిని పేరు పెట్టి సంభాషించడం, 10 నిమిషాల పాటు తన ఫోన్ సంభాషణలో అధికారిని మానసికంగా బలహీనపర్చుడాన్ని ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పదే పదే ఫోన్‌లో తన దగ్గర వీడియో ఉందని, ప్రెస్‌కు రీలిజ్ చేస్తానని పలుమార్లు సంభాషణలో బెదిరింపులకు పాల్పడ్డ సాబిర్ అలీ ఈ క్షణం వరకు ఎందుకు ఆ వీడియోను జిల్లా పోలీస్ అధికారులకు అప్పగించడం లేదని నియోజకవర్గ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. ? ఇప్పటికే సాబిర్ అలీ మీద పలు సంఘటనలో 3-4 కేసులు నమోదై ఉన్నట్లు వాటిపై చర్యలు తీసుకోవాలంటూ పట్టణ ప్రజలు సామాజిక మాధ్యమాలలో ఆయన మీద నమోదైన కేసుల వివరాలను సెక్షన్‌లను వాట్సాప్ ద్వారా మేసేజ్‌లు పెడుతున్నారు. ఇది ఇలా ఉండగా, సాబిర్ అలీ స్వయంగా తన సంభాషణలో తన వద్ద వీడియోలు ఉన్నాయని వెల్లడించడంతో, గురువారం జిల్లాకు చెందిన ఎస్‌బి.. ఇంటలిజెన్స్ అధికారులు ఆయన నుండి స్పై కెమెరా స్వాధీనం చేసుకున్నట్లు...? జమ్మికుంట పట్టణంలో ప్రజలు ఆనోట, ఈనోట ప్రచారం దావనంగా వ్యాపించింది. స్పై కెమెరా వీడియో క్లీప్పింగ్ బయటకు వస్తే గానీ.. నిజానిజాలు బయట పడుతాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా, షేక్ సాబిర్ అలీ గురువారం సాయంత్రం ఒక వీడియో విడుదల చేస్తూ, తన మీద పోలీసులు తప్పుడు ఆరోపణలతో కేసు నమోదు చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, చట్టంమీద తనకు విశా ్వసం ఉందని సాబిర్ అలీ ఆ వీడియోలో వెల్లడించారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన వారికే

**- ఎమ్మెల్యే విజయ రమణారావు**

ఓదెల ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాల అమలు లో భాగంగా ఓదెల మండలంలో శానగొండ, ఓదెల, కనగర్తి,పొత్కపల్లి కొలనూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రైతు భరోసా, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అమలు కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలకు ముఖ్యఅతిథిగా హాజరైనా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలు అమలులో అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఎవరి వద్దకు పైరవీలకు వెళ్లవద్దని సంక్షేమ పథకాలు ఎవరికి డబ్బులు ఇచ్చినా తీసుకున్న వారిపై చర్యలు తీసుకుంటానని వారన్నారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు కచ్చితంగా వస్తాయని అదేవిధంగా పొత్కపల్లిలో త్రాగునీటి సమస్యను తొందర్లోనే తీరుస్తానని గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు మండలంలోని అతి ముఖ్య గ్రామమైన కొలనూరుకు తొందర్లోనే సింగిల్ విండో సొసైటీని ఏర్పాటు చేస్తానని అలాగే మండలాల ఏర్పాటులో భాగంగా సమయం వచ్చినప్పుడు మండలం కోసం తప్పకుండా ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా కొలనూరు గ్రామస్తులకు వివరించారు. మండల కేంద్రం ఓదెలలో ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రిని 24 గంటల వైద్య సదుపాయం కోసం చర్యలు తీసుకుంటానని అన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టుదల కృషి ఎంతో ఉందని వారన్నారు ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న అసత్యాలను ప్రజలు ఖండించాలని వారన్నారు గ్రామ సభలలో ప్రవేశపెట్టిన నాలుగు పథకాల జాబితాలో ఎవరి పేర్లు తక్షణమే అప్లికేషన్ పెట్టాలని వారన్నారు కన గర్తిలో జరిగిన గ్రామసభలో మండల ప్రత్యేక అధికారి జెడ్పి సీఈఓ నరేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, స్థానిక సింగల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, తహసిల్దార్ యాకన్న, ఎంపీడీవో తిరుపతి, ఏఓ భాస్కర్ ఎంపీఓ షబ్బీర్ పాష డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, చీకట్ల మొండయ్య ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ సింగిల్ మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య, కోట సత్యనారాయణరెడ్డి మాజీ ఎంపిటిసిలు బోడకుంట చిన్నస్వామి బోడకుంట శంకర్ చొప్పరి రాజన్న బైరి రవి డిల్లీ శంకర్, చింతం కుమారస్వామి నాగపురి రవి రెడ్డి రజినీకాంత్, సిరి శెట్టి రాహుల్, వంగ శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి వంగ రాయమల్లు కొండ్ర లక్ష్మణ్ రాచర్ల రాకేష్ మీనుగు సంతోష్ అల్లం సతీష్ తాళ్లపల్లి శ్రీనివాస్ కసిరెడ్డి మహేందర్ రెడ్డి లతోపాటు అధికారులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### ఆర్థిక భాదలతో దుబాయ్‌లో మల్యాల యువకుడు ఆత్మహత్య

మల్యాల, ప్రభాతవార్త:

మల్యాల మండల కేంద్రంకు చెందిన ఒ యువకుడు తల్లిదండ్రులను కోల్పోయి ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లి ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన మల్యాలలో విషాదం నెలకొంది, స్థానికులు తెలిపిన వివరాల మేరకు, మల్యాల కు చెందిన భోగ గంగా సాయి (25) పదేళ్ల క్రితం తండ్రిని కోల్పోయి, తల్లి శారద ఏడాదిన్నర క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, ఇద్దరు అక్కలతో కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఇబ్బందికరంగా మారడంతో ఏడాది క్రితం గంగ సాయి ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్ళాడు, కాగా కుటుంబ ఆర్థిక పరిస్థితులు మరింత దిగజారడంతో జీవితం పై విరక్తి చెంది దుబాయ్ లో ఓ క్యాంపు అడ్వర్టైజ్మెంట్ హోల్డింగ్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అక్కడే ఉంటున్న కొందరు గంగ సాయి స్నేహితులు గురువారం మల్యాల కు సమాచారం అందించారు, ఇదిలా ఉండగా బీద కుటుంబానికి చెందిన గంగా సాయి మృతదేహం మృతదేహం మల్యాలకు తెప్పించి, ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందిన గంగ సాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### యువకుని ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన వెన్ను శ్రీకాంత్(26) యువకుడు గురువారం రాత్రి ఆత్మ హత్యకు పాల్పడ్డారు. ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శ్రీకాంత్ ఫోటోగ్రఫీ చేస్తుంటాడు. యువకుడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. శవాన్ని పోస్టుమార్టం కై ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే రాజమల్లుకు కొవ్వొత్తులతో నివాళులు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం కొలనురు రైల్వే గేట్ వద్ద ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు బిరుదురాజ మల్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి వారికి ఘనంగా నివాళులు అర్పించారు వారి మృతి తీరని లోటు అని ఆనాడు ఎంతోమంది బీసీలను రాజకీయంగా ఎదగడానికి ప్రోత్సహించిన నాయకుడని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంచం మల్లయ్య రాష్ట్ర కార్యదర్శి కందుల సదాశివ్, మాజీవార్డ్ నెంబర్ పల్లపు కొమురయ్య,బండారి చంద్రయ్య,కందుల అశోక్ పటేల్,, మాడిశెట్టిశంకరయ్య, కొంగర శంకరయ్య,వేల్పుల కుమార్, యాదగిరి కుమార్, తదితరులుపాల్గొన్నారు

## అంబాలలో గంజాయి సేవిస్తున్న నలుగురు అరెస్ట్

**- సిఐ హరికృష్ణ**

కమలాపూర్, ప్రభాత వార్త:

శుక్రవారం హుజురాబాద్ గ్రామానికి చెందిన జంపాల తరుణ్, సోతుకు అజయ్, రావుల మణిదీప్, కమలాపూర్ మండలం నేరెళ్ళ గ్రామానికి చెందిన గోల్కొండ రాజ్ కుమార్ లను అంబాల గ్రామంలోని కంది శ్రీనివాస్ రెడ్డి వెంచర్‌లో గంజాయి సేవిస్తూ నలుగురు వ్యక్తులు పట్టుబడ్డారని సిఐ హరికృష్ణ తెలిపారు. మొదటి నిందితుడి నుంచి 5 గ్రాముల గంజాయి, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని మొత్తం నలుగురిని అరెస్టు చేసినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

## ప్రమాదపు అంచుల్లో నవాబుపేట రైతు వేదిక

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామ రైతు వేదిక భవనం ప్రమాదపు అంచుల్లో ఉన్న దృశ్యం బుధవారం రోజున జరిగిన ప్రజా పాలన గ్రామసభ సాక్షిగా ప్రభాతవార్తకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. రైతు వేదిక నిర్మాణ సమయంలో పక్కనే ఉన్న గ్రామరక్షిత మంచినీటి బావి అంచున్నే రైతు వేదిక నిర్మించడం వలన ప్రస్తుతం ప్రమాదకరంగా మారింది. ఆదమరిస్తే బావిలో పడటం ఖాయమనే విధంగా మారింది. కనీసం రైతు వేదికకు బావికి మధ్యలో రైలింగ్ లేదా ఎత్తైన గోడ నిర్మాణం చేపట్టాలని గ్రామసభకు వచ్చిన గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రమాదం అంచున ఉన్న రైతు వేదికను వెంటనే రక్షించాలని నవాబుపేట గ్రామస్థులు ప్రభాతవార్త ద్వారా అడుగుతున్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట:

మండలంలోని పొత్తూరు గ్రామంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం లబ్ధిదారులకు అందించారు . ర్యాగటి లక్ష్మయ్య కు 18 వేలు , బండారి శ్రీనివాస్ కు 60 వేలు , చెరుకు సిరిచందన కు 60 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూంపెల్లి రాఘవరెడ్డి , ఒట్టే శ్రీకాంత్ , ఇరుమల్ల నర్సయ్య , జెరిపోతుల పర్శరాములు , దామెర ప్రభాకర్ , దామెర జయరాం , ర్యాగటి రాజయ్య , శిగిగరం మల్లేశం , పండుగ యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు .

## రాబోయే ఎన్నికల్లో లబ్ది కోసమే కాంగ్రెస్ గ్రామసభలు

ప్రభాతవార్త ,ఇల్లంతకుంట :



త్వరలో జరిగే ఎన్నికల్లో లబ్ది పొందాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వేణు పేర్కొన్నారు . పొత్తూరు గ్రామంలో గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక రోజుకో కొత్త నాటకానికి తెరలేపుతుందని విమర్శించారు . ఒక్కో గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తారో చెప్పలేని పరిస్థితి లో అధికారులు ఉన్నారన్నారు .లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాల్సి ఉండగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, నాయకులు తమ పార్టీ వాళ్లకే సంక్షేమ పథకాలు అని బహిరంగంగానే చెపుతున్నారన్నారు . గ్రామ సభలతో ప్రజలకు ఒరిగేది ఏమి లేదన్నారు. గ్రామాల్లో నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామములో జరిగే గ్రామ సభలకు అధికారులకు నిరసన సెగ తప్పడం లేదన్నారు . గురువారం జరిగిన వంతడుపుల ,వల్లంపట్ల గ్రామ సభల్లో ప్రజలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారన్నారు . అర్హులను పక్కకు పెట్టి కాంగ్రెస్ కార్యకర్తలకు పథకాలు వర్తింపజేయడం సిగ్గు చేటు అన్నారు . పోలీసు పహారా మధ్య గ్రామసభలు నిర్వహిస్తున్నారని విమర్శించారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధం శ్రీనివాస్ పట్నం శ్రీనివాస్ , గుంటి మధు , పట్నం మహేందర్, బండారి మహేష్, ఆకుల రవి, పట్నం కరుణాకర్, గుంటి తిరుపతి, శ్రీధర్ , తోడేటి సతీష్ , పైడిపాల సంతోష్ తదితరులు పాల్గొన్నారు .

## నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాట్ల భవనాలను పరిశీలించిన సిపి

ప్రభాతవార్త ఎలిగేడు:



రామగుండం పోలీస్ కమిష నరేట్ పెద్దపెల్లి జోన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు కానున్న మహిళా పోలీస్ స్టేషన్ పెద్దపెల్లి రూరల్ పోలీస్ స్టేషన్ పెద్దపెల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎలిగేడు పోలీస్ స్టేషన్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించి జీవోలను కూడా విడుదల చేశాడు అన్నారు నూతన పోలీస్ స్టేషన్ల స్థలాలు భవనాలను గురువారం సిపి శ్రీనివాస్ డిసిపి చేతన పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ ఏర్పాట్లలో విద్యుత్ పునరుద్ధరణ మరమ్మత్తులో పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు త్వరలో పోలీస్ స్టేషన్లో ప్రారంభోత్సవం ఉంటుందని తెలిపారు సిపి వెంట ఏసిపి గజ్జి కృష్ణ ఏసీపీ నరసింహులు పెద్దపల్లి సుల్తానాబాద్ సిఐలు ప్రవీణ్ కుమార్ సుబ్బారెడ్డి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ రెడ్డి పెద్దపల్లి ఎస్సై లక్ష్మణ్ కుమార్ సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ లు ఉన్నారు

## బిఆర్ఎస్ పార్టీకి సీనియర్ నేత ఈదునూరి నర్సింగ్ రాజీనామా

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిఆర్ఎస్ పార్టీకి సీనియర్ నాయకుడు ఈదునూరి నర్సింగ్ రాజీనామా చేశారు. బిఆర్ఎస్ పార్టీలో గత 24 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమంలో, పార్టీ కోసం క్రియాశీల కార్యకర్తగా పనిచేశానని తెలిపారు. కానీ రాష్ట్ర పార్టీ, జిల్లా అది నాయకత్వం పార్టీ కోసం కష్టపడే సీనియర్ నాయకులను, కార్యకర్తలను గుర్తించ కుండా, సముచిత స్థానం కల్పించకుండా, జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీలో రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించే నాయకులు లేకపోవడం బాధాకరమని తెలియజేస్తూ, రామగుండం నియోజక వర్గంలో బిఆర్ఎస్ పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన రాజీనామా పత్రాన్ని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్‌కు పంపినట్లు తెలిపారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని నేతాజీ క్లబ్ ఆధ్వర్యంలో నంది చౌరస్తా వద్ద గల నేతాజీ విగ్రహానికి పూలమాలడు వేసి ఘన నివాళులర్పించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా ధనంజయ్, గడ్డం మధులు మాట్లాడుతూ నేతాజీ భారత దేశపోరాటంలో గెరిల్లా యుద్ధ తరహ పోరాటాలతో యువతల స్ఫూర్తి నింపి స్వాతంత్ర పోరాటంలో పాల్గొనేలా చేసి, ఆజాద్ హింద్ ఫౌజ్ ను బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి భారతదేశానికి స్వాతంత్రం రావడంలో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్నం అనిల్, రుద్ర శ్రీనివాస్, ఏంబేరి నాగభూషణం, గుంటుక ప్రకాష్, పండిట్ రాజేశ్వర్, చెన్న విశ్వనాథం, భాస్కర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు. బిజెపి ఆధ్వర్యంలో స్వాతంత్రం అంటే అడిగి తీసుకునే బిక్ష కాదు.. పోరాడి సాధించుకోనే హక్కు..ఖీ" మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి.. నేను మీకు స్వేచ్ఛనిస్తాను.." అని యువతలో స్ఫూర్తి నింపిన ధీరుడు సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. పట్టణంలోని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భరతమాత బానిస శృంఖలాలు తెంచడానికి విదేశీ నేలపై తొలి స్వతంత్ర భారత సైన్యాన్ని, తొలి స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన యోధుడన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర పోరాటంలో నేతాజీ పాత్ర వెలకట్టలేనిది

కోరుట్ల, ప్రభాతవార్త:



దేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర వెలకట్టలేనిదని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని కోరుట్ల పట్టణంలోని నందిచౌక్ వద్ద నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడని, ఒకవైపు గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసావాదం తోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే, బోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన వాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్ ఎంబెరీ నాగభూషణం, గడ్డం మధు, వెంకటేశ్వరరావు, బెజ్జారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయిలాపూర్‌లో గ్రామసభ

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని అయిలాపూర్ గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభ గురువారం నిర్వహించారు. ఈ సభలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారన్నారు. అనంతరం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి నానమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రజల సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి ,గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్, పాక్స్ చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గడ్డం హన్మక్క, ఏనుగుందుల పద్మ, బండ్ల సరోజన, కుర్మ తిరుపతి, తాటికొండ బాబు, నగునూరి గంగాధర్ గౌడ్, చింతకుంట సంజీవ్ రెడ్డి ,ధ్యావనపెల్లి రామకృష్ణ, గడప శంకర్, బెజ్జరపు వెంకట స్వామి, బాధ రాజు ,బొల్లపల్లి రాజలింగం ,బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, తోట్ల మహేష్, దోడ రంజిత్ రెడ్డి, పల్లపు అశోక్, శంకర్, అదీబ్ ,గడప ముకేశ్ ,పెరుమాండ్ల వెంకటేష్, ఎంపివో కృపాకర్, పంచాయతీ సెక్రటరీ పాతర్ల నవీన్, గ్రామ పంచాయతీ సిబ్బందిమరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులకు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రవేశ పెడుతున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలనిమున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అనీల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రజ పాలన కార్యక్రమములో భాగముగా ఇందిరమ్మ ఇళ్ల, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా కార్యక్రమాలపై వార్డు సభలు నిర్వహించుటకు ఆదేశించారు. పై ఆదేశాల ప్రకారం ఈరోజు పట్టములో 26 వార్డు లో గౌరవ చైర్ పర్సన్ అన్నం లావణ్య, షెడ్యూల్ ప్రకారం వార్డు సభలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సభలలో ఇందిరమ్మ ఇళ్ల జాబితా ,ప్రజాపాలన కొత్త రేషన్ కార్డుల జాబితాలు వార్డు ప్రజలకు చదివి వినిపించారు.. ఇట్టి వార్డు సభలకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ జువ్వాడి నర్సింగరావు 23 వార్డులో వార్డు సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ దరఖాస్తు చేసుకొనివారు ఆందోళన చెందకుండా ఇంకా ఎవరైన అర్హులు ఉన్నట్లయితే వారు వార్డు సభలలో పైన తెలిపిన పథకాల క్రింద దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పట్టణ ప్రజలు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, ఆయా వార్డుల్యే ప్రజాప్రతినిధులు, క్లస్టర్ ఆఫీసర్స్ ద్వీ,, గిశివీ ,తిన్బి ,మేనేజర్ , వార్డు ఆఫీసర్స్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమపథకాలు


కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ నర్సింగరావు

మెట్‌పల్లి, ప్రభాతవార్త:

కాంగ్రేస్ ప్రభుత్వ ప్రజాపాలన లో భాగంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని,గత బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి ఇప్పుడు చేసి చూపిస్తామని కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.మెట్పల్లి పట్టణంలో, మండలంలోని వెల్లుల్ల గ్రామంలో గురువారం జరిగిన ప్రజాపాలన గ్రామసభలకు జువ్వాడి నర్సింగరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని,ప్రజలు ఎలాంటి అపోహలకు గురికాకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం అర్హులైన వారికి లబ్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రజల వద్ద గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఆకుల లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ తొగిటి అంజయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి,పట్టణ యూత్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, నాయకులు రాజారెడ్డి, సురేష్, సంతోష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త



## రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



ఈ నెల 30 న గురువారం కోరుట్లలో జరిగే తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ 2వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల భూమేశ్వర్ పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా భూమేశ్వర్ మాట్లాడుతూ బీడీ పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల హక్కుల సంక్షేమ పథకాలు అమలు కొరకు బీడీ కార్మికులు కార్మిక క్షేత్రమైనటువంటి కోరుట్లలో ఈ నెల 30, 31 న జరిగేటటువంటి రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. కోరుట్ల పట్టణంలో జరిగేటటువంటి రాష్ట్ర 2వ మహాసభలు కార్మికుల సమస్యలు చర్చించుకోవడానికి దోహదపడతాయి అని అన్నారు. కార్మికుల ఆరోగ్యపరంగా ఉచిత చికిత్స, మెడిసిన్ వైద్యం కోసం బీడీ సంక్షేమ దవాఖాన ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తి।గిగేది జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, మండల నాయకులు రాచర్ల సురేష్, బుచ్చయ్య.బీడీ కార్మిక సంఘం నాయకురాలు భోగ వనజ, కొడిమ్యాల లక్ష్మి,బత్తిని తిరుమల,ఒరుగల లక్ష్మి,పాదం లావణ్య,ఆవుల శ్యామల,మహమ్మద్ షరీఫా,బొమ్మెన జమున,బొమ్మెన మాణిక్యం,ఆరెల్లి రాజు,కుంటాల రాజయ్య,దావుల రవి,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో నిజాన్ని దాచలేరు

మేడిపల్లి, ప్రభాతవార్త:



అక్రమ అరెస్టులతో నిజాన్ని దాచలేరని పలువురు బిజెపి నాయకులు అన్నారు. గ్రామసభలో నిజాల్ని ప్రశ్నిస్తారన్న ఉద్దేశ్యంతోనే గురువారం ముందస్తుగా బిజెపి నాయకులను అక్రమ అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు దశరథ రెడ్డి, శ్రీనివాస్ గౌడులు మాట్లాడుతూ రుణమాఫీ పూర్తిగా చేయని ప్రభుత్వం ఇందిరమా ఇళ్ళు రేషన్ కార్డులు, రైతు భరోసా అంటూ ప్రజల నుండి దరఖాస్తులు తీసుకోవడం హస్యాస్పదంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు జలపతి రెడ్డి, మాజీ సర్పంచ్ సురేష్, లీశిగిది మ్యాకల రాజు, నాయకులు దాసరి రఘు, గణేష్, రాజేష్, మధు, గంగారెడ్డి, బత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాల పరామర్శించిన మాజీ మంత్రి

బుగ్గారం జనవరి 23, ప్రభాతవార్త:

మండలంలోని పలు గ్రామాలలో వివిధ కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను గురువారం తాజా మాజీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరమర్శించారు. మండల కేంద్రంలో ఆంధ్రజ్యోతి పాత్రికేయుడు మొగిలి సుదన్ వారి తాతయ్య మొగిలి రాయలింగు అనారోగ్యం తో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి తెలిపారు. అనంతరం గంగాపూర్ మాజీ సర్పంచ్ దోరగాండ్ల జగన్ కుమారుని పరామర్శించారు బుగ్గారం బూదారపు లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, బి ఆర్ ఎస్ కార్యకర్త అయిన చింతపండు పోశయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగ కార్యకర్తను పరామర్శించారు. అనంతరం చిన్నాపూర్ గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గడ్డం రమేష్ తల్లి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. మండల అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్, యూత్ అధ్యక్షుడు కట్ట రాజేందర్, మాజీ మండల అధ్యక్షుడు సిర్నేని మల్లేశం, నాయకులు మూల శ్రీనివాస్ గౌడ్, ఎండి అబ్దుల్ రహమాన్, కోల రాజు, చెన్నమల్ల ప్రవీణ్, పొన్నం సత్తయ్య గౌడ్, దసర్తి పూర్ణచందర్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయి

### జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని,ఎవరు కూడా అధైర్య పడవద్దని మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జిల్లా కేంద్రంలోని 36 వార్డులో ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ జాబితాలో పేర్లు రాని లబ్ధిదారులు ఎవరైనా ఉంటే వార్డు సభల నుంచి దరఖాస్తు తీసుకోవాలని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని.. వార్డు సభకు హాజరు కాని వారు ఎవరైనా ఉంటే జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్యాలయం ప్రజాపాలన సేవ కేంద్రాలు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాల గురించి వార్డు సభలో వివరించి, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డు సభలో సౌకర్యాలు కల్పించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పేదలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని, జనవరి 26 నుంచి రాష్ట్రంలో ఆర్హత కలిగిన చివరివ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చేవరకు ప్రక్రియ కొనసాగుతుందన్నా రు. జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు చేసుకోవాలని, అర్హత ఉన్న వారికి కార్డులు మంజూరు చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి ఇందిరమ్మ ఇళ్లు పథకం



ప్రారంభిస్తున్నామని, స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో అర్హులైన ప్రతి ఒక్కరికి మొదటి దఫాలోనే ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్ ,వార్డు ఆఫీసర్ అపర్ణ, వాణి, అంగన్వాడి టీచర్ సంధ్య, వార్డు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో బాగంగా గుంతలు పడ్డ రోడ్డును మర్మతులు చేసిన జగిత్యాల జిల్లా పోలీసులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరుగు ప్రదేశాల్లో ప్రత్యేక చర్యలు చేపడుతూ ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసులు కృషి చేస్తునారు. ఇందులో భాగంగా మెట్ పల్లి పట్టణం లోని ఆర్ టి సి బస్ డిపో సర్కిల్ దగ్గర గురువారం గుంతలు ఏర్పడ గా వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజల సౌకర్యం మరియు వారి భద్రత దృష్ట్యా మెట్ పల్లి ఎస్.ఐ కిరణ్ కుమార్ గారు మానవత ద్రూక్ఫ్నథ తో స్థానికుల సహాయంతో కంకర తెప్పించి రోడ్డు పై ఏర్పడిన గుంతలను పూడ్చి వేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్న ఎస్.ఐ ని పట్టణ ప్రజలు, వాహనదారులు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

### దేశ స్వాతంత్రం అడిగి తీసుకునే బిక్ష కాదు పోరాడి సాధించుకున్న హక్కు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావా వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక పాత్ర పోషించి భారత యువతకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛనిస్తాను అనే నినాదం ఛలో ఢిల్లీ జైహింద్ అంటూ ఆ మహా నాయకుడు ఇచ్చిన నినాదాలు ఈనాటికీ సజీవంగా ఉన్నాయి అని విదేశీ నేలపై తొలి స్వతంత్ర భారత సైన్యాన్ని తొలి స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత చంద్రబోస్ కి దక్కుతుందని జననమే తప్ప మరణం లేని మహా నేత భారత దేశ ప్రజల హృదయాల్లో నేతాజీ గా చిరస్థాయిగా నిలచిన అమరుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గంగారెడ్డి, కమలాకర్ రావు,తోట మహేష్ లింగన్న శ్రీను దేవి రాజలింగం ప్రమోద్ తోట జగన్,శ్రీనివాస్ తిరుపతి నరేష్ గ్రామ మహిళ అధ్యక్షురాలు జుంబర్తి శాంత యూత్ నాయకులు బలు రాము జలంధర్ అంజన్న తదితరులు పాల్గొన్నారు

### పత్రికలు ప్రజాస్వామ్య సౌదానికి మూలస్తంభం లాంటిది

- ఎంపీడీఓ గంగాధర్

- వార్త దినపత్రిక క్యాలెండరు ఆవిష్కరణ

సారంగాపూర్ ప్రభాత వార్త :



పత్రికలు ప్రజాస్వామ్య సౌధానికి మూలస్తంభం లాంటిది అని మండల ఎంపీడీఓ గంగాధర్ పేర్కొన్నారు గురువారం రేచపల్లి గ్రామం లో వార్త దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ పత్రికలను ఫోర్త్ ఎస్టేట్‌లో భాగంగా పేర్కొంటారు అని అన్నారు . పత్రికలు ప్రభుత్వ నిర్ణయాలు, పరిపాలన విధానాల గురించి ప్రజలకు తెలియజేస్తాయి. అని అన్నారు వార్త పత్రికలు వాటి పట్ల ప్రజల స్పందనను ప్రభుత్వానికి అందిస్తాయి. అన్నారు . పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తాయి. ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారీతనం పెరిగి సమర్ధవంతమైన పరిపాలన అందించడానికి తోడ్పడతాయి. అందుకే అమెరికాలాంటి ప్రజాస్వామ్య సమాజంలోనూ పత్రికలను ప్రత్యామ్నాయ ప్రభుత్వంగా, ప్రజా కోర్టుగా పేర్కొంటారు.అని అన్నారు ఈ కార్యక్రమం లో అధికారులు, ఏఈవో వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సర్వ శ్రేష్ఠ,నాయకులు బేర మహేష్, పంచాయతీ సిబ్బంది రంజిత్,మల్లేశము ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

### ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ గ్రామం జాబితాపూర్ లో భారతదేశ స్వాతంత్ర సమరయోధుడు ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి గురువారం రోజున జాబితాపూర్ మెయిన్ రోడ్ వద్ద గల నాలుగు సింహాల విగ్రహం వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ జయంతి కార్యక్రమాలు నిత్య జనగణమన సభ్యుల ఆధ్వర్యంలో జరిగాయి .

### ఉచిత నేత్ర వైద్య శిబిరం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక టౌన్ హాల్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరం" అధ్యక్షులు తాటి పాముల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ శిబిరంకు 120 మంది హాజరు కాగా డాక్టర్ పరీక్షించి 75 మంది ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించి 40 మందిని రేకుర్తి కాంతి హాస్పిటల్ కు తరలించినట్లు అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంకు కాసారపు లక్ష్మీనారాయణ గౌడ్, పొన్నగంటి సతీష్ మరియు గుండేటి రవి ప్రోగ్రాం చైర్ పర్సన్స్ గా నిర్వహించారు ,ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, కోశాధికారి గుండేటి గంగాధర్ మరియు చార్టర్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్ లయన్స్ సభ్యులు సామల శ్రీహరి, అనుమల్ల విలాస్, మేన్నేని ప్రభాకర్ రావు, దోపటి దేవదాస్, మరిపెల్లి శ్రీనివాస్, ఆయిల్నేని వెంకటేశ్వరరావు, గాయత్రి శ్రీనివాస్ రేకుర్తి కంటి ఆసుపత్రి డాక్టర్ హరికృష్ణ మరియు ఇతర లయన్ సభ్యులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త



### మహిళ డిగ్రీ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళల డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో పరాక్రమ దివస్, సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేశ్, షి టీం కానిస్టేబుల్ సౌజన్య, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రమోద పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రపై, వారి స్వాతంత్ర పోరాటంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన ఉపన్యాస పోటీలో ప్రథమ స్థానంలో సయ్యద్ ఫలక్,బి. అంజలి,వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతి హర్షిని, ద్వితీయ బహుమతి పి.అంజలి,తృతీయ బహుమతిని నివేదిత గెలుపొందారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం వాలంటరీ మారం గణేశ్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సంగీత రాణి,శ్రీలత, అధ్యాపకులు నీరజ,సునీత, రామచంద్రం, వరప్రసాద్ పాల్గొన్నారు.

### క్యాట్ లో జగిత్యాల శ్రీ చైతన్య విద్యార్థుల విజయ కేతనం

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త :



జగిత్యాల జిల్లా కృష్ణానగర్ లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో సోమవారం విడుదలైన క్యాట్‌ఖి నాలెడ్జ్ అసెస్ మెంట్ టెస్ట్) సెకెండ్ లెవల్ పరీక్షలో స్థానిక చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు విజయ దుందుయి మ్రోగించారు. 65 మంది విద్యార్థులు క్యాట్ పరీక్షలో విజయం సాదించారు. 11 మంది విద్యార్థులు 100 రూపాయల క్యాష్ ప్రైజ్ మనీ కూడా గెలుపొందారు. ఎస్. ప్రబల్, ఎమ్ ఇష, ఎన్.నిత్య. ఓవనీజ్, ఎస్ సాన్వి, బి దీక్షిత, టి.శీయ, పి. సత్యవ్రత్, ఎన్. దీక్షిత్, జి. యోష్ పి, సంజన ఒక్కొక్కరు 1000 రూపాయల చొప్పున క్యాష్ ప్రైజ్ గెలుపొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. సచిన్ మాట్లాడుతూ శ్రీ చైతన్య టెక్నోకం కులం మైక్రో లెవల్ టీచింగ్, ఉపాధ్యాయుల అంకిత భావం, తల్లితండ్రుల సహకారం, విద్యార్థుల కృషి వల్లనే ఈ ఫలితాలు పొందడం సాధ్యమైందని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఎజిఎం రాజు, కోఆర్డినేటర్ నాగరాజు, డీన్ చిడారి శ్రీనివాస్, ఐపిఎల్ ఇంచార్జి కిరణ్ ఒలంపియాడ్ ఇంచాల్చి మురళి కృష్ణ ఉపాధ్మాయిని, ఉపాధ్యాయులు తల్లి తండ్రులు పాల్గొని విజయం సాదించిన విద్యార్థులను అభినందించారు.

### ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ బాబు జన్మదిన వేడుకలను జగిత్యాలకు చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త పల్లెర్ల సురేందర్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఒక నెలవారీ సరకులు, పండ్లు అందజేసి అనంతరం కేకు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రంగు రాజయ్య , కాలగిరి బాపురెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ఎలిమిల్ల సత్తయ్య, తుమ్మనపెల్లి పురుషోత్తం, భానుక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు రవాణా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

మెట్‌పల్లి అర్బన్ , ప్రభాతవార్త:



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారి ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మెట్టుపల్లి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులకు భద్రత వారోత్సవాలు విద్యార్థుల పాత్ర అను అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మెట్టుపల్లి డిపో మేనేజర్ దేవరాజ్ కళాశాల విద్యార్థిని విద్యార్థులనుదేశించి మాట్లాడుతూ.. చదువుకున్న విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్నప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, బస్సులో ప్రయాణిస్తున్నప్పుడు ఫుట్ బోర్డు ప్రయాణము ఎట్టి పరిస్థితుల్లో చేయవద్దని అది మీకు, ఇతరులకు ప్రమాదకరమని, ట్రాఫిక్ అధికారులు ఉన్నప్పుడు ప్రయాణికులు ఒకరికి ఒకరు సహకరించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీరావులపల్లి వెంకటేశ్వరరావు డిపో మేనేజర్ ను శాలువాతో సన్మానించారు. కళాశాలకు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు వస్తున్నందున అన్ని గ్రామాల నుండి కళాశాల సమయానికి విద్యార్థులందరూ చేరుకునేటట్లు సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కు కళాశాల ప్రిన్సిపల్ విన్నవించారు. విద్యార్థులకు రోడ్డు భద్రత తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేసినందుకు రోడ్ రవాణా సంస్థ మేనేజర్, మెట్పల్లి స్టేషన్ మేనేజర్ సురేష్, భద్రత డ్రైవింగ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ లకు ఉపన్యాసకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మెట్‌పల్లి వార్త



## సమస్యలుంటే నేరుగా సంప్రదించండి

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



నియోజకవర్గ ప్రజలు సమస్యలపై తనను నేరుగా సంప్రదించాలని,పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్‌పల్లి,ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల, మెట్‌పల్లి పట్టణానికి చెందిన 76 మంది లబ్ధిదారులకు రూ. 2,347,000/ విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే సంజయ్ అందచేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇక నుండి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం తన సిఫారసు లేఖతో ఆన్ లైన్ లో లబ్ధిదారులే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ రణవేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు,మాజీ ఎంపిపి మారు సాయి రెడ్డి,సందిరెడ్డి శ్రీనివాస్ , కౌన్సిలర్ లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి కృషి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మహిళా సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణంలోని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా భవనంలో పట్టణ మహిళా సంఘ అధ్యక్షులు, సభ్యులు గురువారం ప్రత్యేక పూజలు చేశారు.ఈ పూజా కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగారావు హాజరైనారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో పట్టణ మహిళా సంఘ సభ్యులకు అన్ని రకాల ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తామని, మహిళా సంఘాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ వడ్డీతో అత్యధిక రుణాలు ఇస్తుందని, దీనిని మహిళా సంఘాల వారు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం పట్టణ మెప్మా అధ్యక్షులు జువ్వాడి నర్సింగారావు ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టీ మోహన్, మహిళా సంఘ అధ్యక్షురాలు బబ్బూరి లక్ష్మి, సుజాత, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, కౌన్సిలర్ యామ రాజయ్య, జెట్టి లక్ష్మణ్ ,టీపీసీసీ సోమిరెడ్డి శివ, పల్లవి, జ్యోతి, పట్టణ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

మల్లాపూర్, ప్రభాతవార్త:



నేతాజీ రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంపిణీ చేసి జయంతి వేడుకలను వంండలంలోని రేగుంట గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా నేతాజీ సేవలని స్మరించుకున్నారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వినీతజయంతి నిర్వహణ ప్రదాత గడ్డం అశోక్ రెడ్డి ,నిమ్మల రాజు రేగుంట ఆల్ యూత్ అసోసియేషన్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్,మాజీ సర్పంచ్ నిమ్మల భూమారెడ్డి, ఏనుగు రాజు ఎడమల శిశుపాల్ రెడ్డి, కుందేళ్ల రాజేష్,సురకంటి తిరుపతి రెడ్డి, ఇట్టేడి రాజేశ్వర్ రెడ్డి,తిప్పనవేని సుధాకర్, కలసాని రాజన్న ఇట్టేడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం

మల్లాపూర్,ప్రభాతవార్త:



మండలంలోని ముత్యంపేట గ్రామంలో పశువైద్య, పశుసంవర్ధక శాఖ, పశువైద్య కళాశాల కోరుట్ల వారి అధ్వర్యంలో గురువారం ఉచితంగా పశువైద్య శిబిరాన్ని మెట్టుపల్లి మండల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జి.బక్కయ్య మరియు కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 9 ఆవులు, 60 గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు మరియు దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముత్యంపేట పశువైద్యాధికారి డాక్టర్ జి. అశోక్, ఇతర మండల పశువైద్యాధికారులు డాక్టర్ గంగప్రసాద్, డాక్టర్ అచ్చె శ్రీనివాస్, డాక్టర్ మనీషా పటేల్, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సురేష్, డాక్టర్ ప్రియాంక మరియు కళాశాల విద్యార్థులు పశువైద్య సిబ్బంది ఇక్బల్, రవీందర్ గ్రామస్తులు అశోక్, వినోద్, శంకర్, శ్రీనివాస్ రెడ్డి మరియు పాడిరైతులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రంలో యువజన సంఘాల సమితి ఆధ్వర్యంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య సంగ్రామం లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఆజాద్ హింద్ ఫౌజ్ ఆర్మీని స్థాపించి దేశ స్వాతంత్రం కోసం ఆంగ్లేయులతో పోరాడాడు అని, మీరు నాకు రక్తం ఇవ్వండి నేను మీకు స్వాతంత్రం ఇస్తాను అని చెప్పి ఎందరినో యువకులను, ప్రజలను స్వతంత్ర పోరాటంలో భాగస్వామ్యం చేశారు అని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొడిమ్యాల దీపక్ రాజ్, టీజెఎస్ మండల అధ్యక్షులు కంతి రమేష్, నాంపల్లి రమేష్, గూడ పాపన్న, అబ్బడి రాజారెడ్డి, చిట్టల శ్రీనివాస్, అనిల్, బోస్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరంలోనే అనేక సంక్షేమ పథకాలు

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



సంవత్సరంలోనే అనేక సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు అన్నారు. మండలంలోని తిమ్మాపూర్, అమ్మక్క పేట, కోమటి కొండాపూర్ గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. ఈ గ్రామ సభలలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డు, రైతు భరోసా సంబంధించిన దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారు, ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలో అనేక మంది లబ్ధిదారులకు మేలు చేసేలా పథకాల కొరకు దరఖాస్తుల స్వీకరించడం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని, భూమిలేని ఉపాధి కూలీలకు కూడా సహాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి

చందుర్తి ఎస్ఐ అంజయ్య

చందుర్తి,జనవరి 23:

ఇటీవల తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని గురువారం చందుర్తి మండల కేంద్రం తో పాటు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేశామని చందుర్తి ఎస్ఐ,అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డుకు అడ్డంగా ఉన్న ముళ్ళ పొదలు,మట్టి కుప్పలను తొలగించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటించాలని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని, అవసరమైతే వెహికల్ సీజ్ చేయడంతో పాటు, లైసెన్స్ కూడా రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ సిబ్బంది ఉన్నారు.

## మండల పశు వైద్యాధికారికి సన్మానం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్టుపల్లి మండల పశు వైద్యాధికారి మనీషా పటేల్ కిసాన్ సేవా రత్న జాతీయ అవార్డు స్వీకరించిన సందర్భంగా గురువారం చౌలమద్ది గ్రామంలో గ్రామస్తులు డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సాధారణ పశువైద్య సేవలను సక్రమంగా అందిస్తూనే, ఇతర సామాజిక కార్యక్రమాలలో చురుకుగా ఉండే డా. మనీషా పటేల్ సేవా నిరతిని రైతులు, గ్రామస్తులు కొనియాడారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కా రాన్ని పొందటం తమ గ్రామానికి, మండలానికి గర్వకారణమని వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వేల్పుల అంజయ్య, బండారి గంగాధర్, నాగెల్లి గంగారాం, మెరుగు నర్సయ్య, బండారి సంతయ్య , గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు

**జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అన్నారు. 1897 సంవత్సరం జనవరి 23న సుభాష్ చంద్రబోస్ జన్మించారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి పోరాడిన సంస్థే నేడు ఇండియన్ నేషనల్ ఆర్మీ గా ఉందని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో రామ్ రెడ్డి, కలెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

సిరిసిల్ల పట్టణంలోని మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పట్టణంలోని సుభాష్ నగర్ లోని విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ పూలమాల వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వతంత్ర పోరాటంలో సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను భారత దేశం నుండి తరిమి కొట్టి స్వతంత్రాన్ని సాధించవచ్చని నమ్మి నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అని మాతృభూమికి స్వతంత్రాన్ని తీసుకురావడం కోసం ప్రతి మనిషి ఒక సైనికుడై ప్రాణాలు అర్పించి భారతదేశానికి స్వతంత్రం సాధించాలన్నారు. భారత దేశ స్వతంత్రం పోరాటానికి కోసం అజాదు హిందు ఫౌజు అనే ప్రత్యేకమైన సైన్యం ని ఏర్పాటు చేసుకొని భారత దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన గొప్ప స్వాతంత్ర పోరాట యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్ , కౌన్సిలర్ సభ్యుల దార్ణం అరుణ



లక్ష్మీనారాయణ , కో ఆప్షన్ సభ్యులు సలీం , మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి , సెస్ డైరెక్టర్ దార్ణం లక్ష్మీ నారాయణ , మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడెపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు .

## జిల్లాల సరిహద్దుల్లో కలప నరికివేత

-అడవులు నరికితే చట్టపరమైన కఠిన చర్యలు

-నేల రోజుల్లో రెండు మార్లు విలువైన టేకు కలప పట్టివేత

వీర్నపల్లి ప్రభాత వార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా కామారెడ్డి జిల్లాల అటవీ సరిహద్దు ప్రాంతల్లో గురువారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఫారెస్ట్ స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారిని భూలక్ష్మి, వీర్నపల్లి బిట్ అధికారి కిరణ్, బేస్ క్యాంప్ సిబ్బంది సహకారంతో జిల్లాల సరిహద్దు అడవుల్లో విలువైన టేకు కలప నరికి వేతకు గురివుతుందన్న విశ్వాసానియా పక్క సమాచారంతో సుమారు 3 కిలోమీటర్లు అడవిలో నడచివెల్లి పరిశీలించగా అక్రమంగా గుర్తుతెలియని వ్యక్తులు నరికిన 20 టేకు దుంగలను పట్టుకుని వీర్నపల్లి ఆఫీసుల వద్దకు తీసుకు రావడం జరిగిందని బిట్ అధికారి కిరణ్ అన్నారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎవ్వరైనా సరే అక్రమంగా అడవులను నరికితే చట్టపరమైన కేసులు పెట్టడం జరుగుతుందని ప్రజలు పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడుతూ అడవుల రక్షణే ధ్యేయంగా ప్రజలు ఆలోచించాలని అన్నారు, స్ట్రైకింగ్ ఫోర్స్ అధికారిని భూలక్ష్మి, వీర్నపల్లి బిట్ అధికారి కిరణ్,మద్దిమల్ల బిట్ అధికారిని రజిత,బేస్ క్యాంప్ సిబ్బంది రాజు, శ్రీను, తిరుపతి ఉన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



దేశ స్వాతంత్రం కొరకై ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించిన మహనీ యుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారము గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. నేతాజీ జయంతి పురస్కరించుకుని సుభాష్ నగర్ లోని నేతాజీ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసే సేవలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అనేక ఉద్యమాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాల్గొని ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి పోరాడారని, ఆ సంస్థ నేడు ఇండియన్ నేషనల్ ఆర్మీ గా ఉందని అన్నారు. మహనీయుని స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మల్లు గారి నర్సా గౌడ్ లతోపాటు పలు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ నిర్మాణం పనులు ప్రారంభం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



పట్టణంలోని 19 వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను భూమి పూజ కార్యక్రమాలు మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ గురువారం నిర్వహించారు . ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ స్థానిక 19వ వార్డులో చాలా సంవత్సరాల క్రితం నిర్వహించిన సీసీ రోడ్డు శిధిలావస్థకు రావడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వార్డ్ కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్ అధికారులతో అంచనాల తయారు చేయించి పాలకవర్గ సభ్యులందరి ఆమోదించడం జరిగిందన్నారు. జనరల్ ఫండ్ నిధులు ఆరు లక్షల రూపాయల కేటాయించి పనులు ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేసి ప్రజల వినియోగం లోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. ఈ వాణి , ఏ. ఈ నరసింహస్వామి వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు గోరుముద్ద

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం నాగం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారము గోరుముద్ద కార్యక్రమం నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన వైద్యులు కొండ ఆంజనేయులు గౌడ్ గోరుముద్ద కార్యక్రమానికి రూ. 10 వేలు అందజేయగా పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అల్పాహారం అందించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలకు రూ. 3 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు బాల ఎల్లయ్య మాట్లాడుతూ పది విద్యార్థులకు కొండ ఆంజనేయులు గత ఐదు సంవత్సరాలుగా గోరుముద్ద కార్యక్రమం కింద పాఠశాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సమయం వృధా కాకుండా సాయంత్రం ప్రత్యేక తరగతులు జరుగుతున్న దృష్ట్యా విద్యార్థులు మంచిగా చదవాలనే లక్ష్యంతో గోరుముద్ద అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంధ్యా డపు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మెరుగు నాగభూషణం, మాజీ చైర్మన్ రాజు, అప్ చైర్మన్ ఎల్లవ్వ, ఉపాధ్యాయులు శ్రీహరి, దేవేంద్రం, సతీష్, శ్రీనివాస్, లక్ష్మీ,, సిరాజ్, అనిత లతోపాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.




## సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండల కేంద్రంలో గురువారం రోజు ఫ్రీడమ్ ఫైటర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 వ జయంతి వేడుకలను అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో బ్రిటిష్ పాలనాకు వ్యతిరేకంగా పోరాడినరని అన్నారు యువతరం అయన దేశభక్తిని స్ఫూర్తిగా చేసుకొని దేశ భద్రత కొరకు పాటుపడాలని అన్నారు కార్యక్రమంలో మడుగుల మల్లేశం, భూత శ్రీనివాస్, అనుదిఫ్, మడుగుల లింబద్రి, పాటి దినకర్, పేరం ప్రశాంత్,భట్టు పిర్యా, బోయిని లింబయ్య, భూక్యా తులసీరాం ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

తంగళ్ళపల్లి జనవరి 23, ప్రభాతవార్త:



ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంగ్లీష్ ఒలంపియాడ్,ఎలక్యూషన్ జిల్లా స్థాయి పోటీలను సిరిసిల్ల పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ గీతానగర్లో నిర్వహించారు. ఈ పోటీలలో మండపల్లి మాడల్ స్కూల్ విద్యార్థులు మనితేజ ఎలక్ట్రిషన్ విభాగంలో,విగ్నేష్ ఒలంపియాడ్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాలలో సర్టిఫికెట్లు,మెమొంటో,నగదు అందజేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి భూక్యరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ మామిళ్ల విట్టల్,వైస్ ప్రిన్సిపల్ వేముల మురళి,ఉపాధ్యాయులు శైలజ,భానుతేజ లు అభినందించారు.

## ప్రశాంత వాతావరణంలో ప్రజా పాలన

తంగళ్ళపల్లి,జనవరి 23,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం సారంపల్లి,దేశాయిపల్లె గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. నాలుగు పథకాలపై అధికారులు అర్హుల పేర్లను చదివి ప్రజలకు వినిపించారు. ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు ఇవ్వాలని అధికారులు ప్రజలకు సూచించారు.

## క్రీడా పోటీలకు ఆర్థిక సహాయం

చందుర్తి జనవరి 23 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడ పోటీలకు ఎన్నారై రాజు రూపాయలు 10 వేలు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్ నాయకులు ప్రసాద్,సతీష్,సుధాకర్, దివ్యసాగర్, మధు,సుమన్, మధు, గంగాధర్, నరేందర్,శంకర్,శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. కరీంనగర్ శివారులోని చింతకుంట మల్కాపూర్ రహదారి బైపాస్ రోడ్డు సమీపంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. కొత్తపల్లి పోలీసుల కథనం ప్రకారం.. గురువారం తెల్లవారుజామున మల్కాపూర్ సమీపంలో ఇద్దరు యువకుల మృతదేహాలు పడి ఉన్నాయని వచ్చిన సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ద్విచక్ర వాహనం రోడ్డు పక్కన పడి ఉండి కొంత దూరంలో ఇద్దరు యువకులు తీవ్ర గాయాలతో మృతి చెంది ఉండటం గమనించిన పోలీసులు, దర్యాప్తు ప్రారంభించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత యువకులు అతివేగంతో వెళ్తూ చెట్టును ఢీ కొట్టి ప్రమాదంలో మృతి చెంది ఉంటారని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు సమాచారం.. మృతులిద్దరూ నగరంలోని వావిలాలపల్లికి చెందిన అభిషేక్,సుభాష్ నగర్‌కి చెందిన బండారి రాజ్ కుమార్ లుగా గుర్తించారు. యువకుల కుటుంబ సభ్యులకు సమాచారం అందించి, ఘటన స్థలం నుంచి యువకుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రధాన ప్రభుత్వాసుపత్రి మార్చురీకి తరలించారు.అభిషేక్ ఓ ప్రైవేట్ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతుండగా, రాజకుమార్ ఇంటర్ పూర్తి చేసి ఖాళీగా ఉన్నట్లు సమాచారం. యువకులు ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొని మృతి చెందార లేక వెనకనుంచి ఏదైనా వాహనం ఢీ కొట్టిందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. యువకుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపల్లి ఎస్సై తెలియజేశారు.

## మైనార్టీ గురుకులాలకు పెద్ద పీట:ఎమ్మెల్యే



**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** మండల కేంద్రం లోని తెలంగాణ మైనారిటీస్ గురుకుల పాఠశాల/ కళాశాల (బాలుర) మానకొండూర్ నందు 20252026 విద్య సంవత్సరమునకు గాను అడ్మిషన్ పోస్టర్‌ను బుధవారం మానకొండూర్ ఎం.ఎల్.ఏ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మహాత్మా నగర్ లోని క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం.ఎల్.ఏ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గురుకులాలకు పెద్ద పీట వేస్తుందని ఉచిత విద్యతో పాటు వసతిని కల్పించి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. మైనారిటీ విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసించేందుకు మైనారిటీ గురుకులాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. నియోజక వర్గం లోని నిరుపేద మైనారిటీ విద్యార్థులందరూ ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అర్హులైన విద్యార్థులు అడ్మిషన్ల కొరకు తేదీ 18.01.2025 నుండి 28.02.2025 వరకు www.tmreistelangana. cgg.gov.వెబ్ సైట్ నందు తమ దరఖాస్తు వివరాలు నమోదు చేసుకోవల సిందిగా ప్రిన్సిపాల్ పిడిశెట్టి సంపత్ తెలిపారు. పాఠశాలలో 5 వ తరగతి లో మరియు 6 ,7మరియు 8 తరగతులలో బ్యాక్ లాగ్ సీట్లు మరియు కళాశాలలో సీఈసీ / హెచ్ఈసి కోర్సు లో సీట్లు ఉన్నాయని తెలిపారు. ఇందులో 75 మైనారిటీస్ (ముస్లిం, క్రిస్టియన్స్, పార్సిస్, జైన్స్, సిక్కు లు, బుద్దిస్ట్) మరియు 25 నాన్ మైనారిటీస్ (ఎస్సి , ఎస్టీ , బీసీ ఓసీ)ల కొరకు సీట్లు రిజర్వు ఉన్నాయని తెలిపారు. వివరాల కోసం తిమ్మా పూర్‌లో గల రవాణా శాఖ కార్యాలయం దగ్గర మైనారిటీ గురుకులం లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు జిల్లా డీసీసీ కార్యదర్శి ఇర్ఫాన్ మొహియుద్దీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమణ రెడ్డి, గోపు మల్ల రెడ్డి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ స్వాతంత్ర్య పోరాటంలో సుభాష్ చంద్రబోస్‌ది కీలకపాత్ర :ఎమ్మెల్యే



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం నగరంలోని చొప్పదండి రోడ్డులో గల సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, నియోజకవర్గ ఇన్చార్జ్ పురుమల్ల శ్రీనివాస్, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్,అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, అర్ష మల్లేశం లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం చంద్రబోసు కీలక పాత్ర పోషించారన్నారు.ఆజాద్ హింద ఫౌజ్ ను స్థాపించి దేశ స్వాతంత్రం కోసం ఎంతగానో పాటు పడ్డారని, ఆయన్ చూపిన బాటలో నేటి యువత నడవాలన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### సూడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** ప్రజలందరూ ఓపికతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. గురువారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన ఇందిరమ్మ గ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరై నరేందర్ రెడ్డి మాట్లాడారు. వ్యవసాయం చేసే రైతులకు పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని రైతు కూలీలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా 12, ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తుందని చెప్పారు. గతంలో పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వంలో రాళ్ల రప్పలు వ్యవసాయ యోగ్యత లేని భూములకు కొండలకు గుట్టలకు రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు.అందులో నిజమైనటువంటి రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూములు ఇస్తామని ఆనాడు కేసీఆర్ ఘోరంగా ప్రజలను మోసం చేసి వంచించారన్నారు. దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లకు బిల్లులను చెల్లిస్తామని చెప్పారు. పూర్తిగా స్థలం లేని వారికి ఏం చేయాలనని ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రజలందరూ ఎవరు ఆందోళన చెందకుండా ఓపికతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను దరఖాస్తు చేసుకొని సంక్షేమ ఫలాలను పొందాలని పిలుపునిచ్చారు. గత బిఆర్ ఎస్ పాలన అవినీతిమయంగా మారిందని విమర్శించారు. బిఆర్ఎస్ దొంగల ముఠా లక్షల కోట్లు దోచుకుని రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని ఆరోపించారు. అందుకే ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ విశ్వసనీయత కోల్పోయిందని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధికంగా మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీవో జగన్మోహన్ రెడ్డి, ఏఈఓ సూచ్చారిత,పంచాయతీ సెక్రటరీ మహేందర్ గ్రామశాఖ అధ్యక్షుడు దీకొండ శంకరయ్య, మాజీ ఎంపీటీసీ దోమటి అశోక్,యూత్ అధ్యక్షుడు గంగయ్యా, టెంపుల్ చైర్మన్ రాజయ్యా, తదితరులు పాల్గొన్నారు.




## పారమితలో విజ్ కిడ్ కాంటెస్ట్ అవార్డ్స్

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** కరీంనగర్ పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన విజ్ కిడ్ కాంటెస్ట్ అవార్డు బహుమతి ప్రధానోత్సవాన్ని గురువారం స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. కరీంనగర్, వరంగల్, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలలోని వివిధ పాఠశాలల నుండి 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల దాదాపు 1000 కి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతీ తరగతికి పదిమంది విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. అందులో ప్రతీ తరగతిలో మెదటి బహుమతి ..20,000/ , రెండవ బహుమతి ..15,000/, మూడవ బహుమతి ..10,000/, నాల్గవ, అయిదవ బహుమతులుగా ఒక్కొక్కరి కి ..5,000/ చొప్పున, 6 నుండి 10 వ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికీ రెండువేల రూపాయల చొప్పున 60 మంది విద్యార్థులకు అందజేశారు. మొత్తం నగదు పురస్కారం దాదాపు 4 లక్షల రూపాయల ను పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో నేర్చుకోవాలనే ఆసక్తిని,ఆరోగ్యకరమైన పోటీతత్వాన్ని పెంపొందించడానికి, గణితం, సైన్స్ ప్రతిభను వెలికి తీసే సదుద్దేశంతో ఈ పరీక్ష ను ప్రతీ సంవత్సరం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు,రశ్మిత, రాకేశ్, వినోద్ రావు, టి.యస్.వి. రమణ,వి.యు.యం ప్రసాద్, హన్మంత రావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

### కొనసాగుతున్న బడి బయట పిల్లల సర్వే

### మండల విద్యాధికారి పావని



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి వి పావని కోరారు. ఈనెల 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు 614,1519 సంవత్సరాల వయస్సు గల బడి బయట పిల్లల సర్వే కొనసాగుతుందని వారు చెప్పారు. చిగురుమామిడి మండల కేంద్రంలోని శ్రీ సాయి, స్వప్న పౌల్ట్రీ ఫామ్ లను గురువారం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రబియా బస్రి తో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ ఫామ్ లో ఉన్న బడిబయట పిల్లలను గుర్తించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... మండలంలోని వివిధ గ్రామాలలో గల 614 సంవత్సరాల వయసు గల పిల్లలందరూ పాఠశాలలో చేరి చదువుకునేలా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రతిరోజు పిల్లలను బడికి పంపే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణు, ప్రభాకర్ రెడ్డి, ఐఈ ఆర్ పి తిరుపతి, సిఆర్పి బెజ్జంకి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య భవనం ప్రారంభించిన నిర్మించిన ఎమ్మెల్యే



**శంకరపట్నం, ప్రభాతవార్త :** మెట్టుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన రైతు సేవా సంఘం వాణిజ్య భవనం గురువారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించా రు. శంకరపట్నం మండలం ఆముదాలపల్లి, కొత్తగట్టు గ్రామంలో మెట్ పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వాణిజ్య భవనము రైతు సేవా కేంద్రం ను ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన సహకార వ్యవస్థను పటిష్టం చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఏడాదిలోనే రైతులకు 2లక్షల రుణమాఫీ చేసిందని, పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం చేయలేని పనిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. నిరంతరం రైతు సంక్షేమం కోసం పనిచేస్తున్నప్పటికీ బీఆర్ఎస్ నాయకులు పనిగట్టుకొని కాంగ్రెస్ పార్టీని, ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని ఎమ్మెల్యే విమర్శించారు. ఆ కార్యక్రమం లో పీసీసీ సభ్యుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బస్వయ్యగౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పు గల్ల మల్లారెడ్డి, సంజీవరెడ్డి, డైరెక్టర్లు అంతం రవీందర్ రెడ్డి,తుమ్మల శ్రీరాంరెడ్డి, పద్మ, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అమ్ముల ఓదెలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం..

### ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ..



**మానకొండూర్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని తప్పకుం డా నెరవేస్తామని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ తెలిపారు. గురువారం మానకొండూరు మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, మండల కాంగ్రెస్ నేతలు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్న కూడా పేద ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఉచిత బస్సు,ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్ లాంటి పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. ముంజంపల్లి గ్రామంలో 195 మందికి ఒక కోటి ఇరువైఆరు లక్షల ఇరువై ఎనిమిది వేల రూపాయల రుణమాఫీ ప్రభుత్వం చేసిందన్నారు. ఇంకా 21 మందికి బ్యాంకు అమోంట్ జమ కాలేదు 24 మందికి కొన్ని సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరుగలేదని అవి కూడా తొందర్లోనే పూర్తి చేస్తాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అనవసరపు రాద్ధాంతం చేస్తూ సభలను అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్న దొంగలకు ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. గ్రామ సభల ద్వారా ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ రాజేశ్వరి, మండల అధ్యక్షులు రవీంద్రాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో రాజకీయ విమర్శలు చేయను

**నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా**

**పదవులొస్తాయి పోతాయి అభివృద్దే శాశ్వతం**

**నేడు కరీంనగర్ కు కేంద్ర మంత్రి ఖట్టర్**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి, పోతుంటాయని, కానీ చేసిన అభివృద్ధే శాశ్వతంగా నిలిచిపోతుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇకపై తాను రాజకీయ విమర్శలు చేయదల్చుకోలేదన్నారు. జెండా, ఎజెండాలను పక్కనపెట్టి అభివృద్దే ధ్యేయంగా అన్ని పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తానన్నారు. గురువారం కరీంనగర్ లో ఎమ్మెల్యే గంగుల, మేయర్ సునీల్ రావుతో కలిసి 14 వ డివిజన్ లో పలు పనులను, పద్మానగర్ లోని 16వ డివిజన్ లో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ట్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులు అనేక కారణాలవల్ల పూర్తిగా వినియోగం లోకి రాలేదన్నారు. ఇప్పుడిప్పుడే అవన్నీ ఖర్చు చేసి అభివృద్ధి చేసుకుంటునమని చెప్పారు. వరంగల్ కు ధీటుగా కరీంనగర్ ను అభివృద్ధి చేద్దామన్నారు. కేంద్రం నుండి తప్పకుండా నిధులు తీసుకొస్తా, రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధుల కోసం కొట్లాడి సాధించుకుంటామన్నారు రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ చేసిన అభివృద్దే శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇకపై తాను రాజకీయ విమర్శలు చేయదల్చుకోలేదన్నారు. జెండా, ఎజెండాలను పక్కనపెట్టి అభివృద్దే ధ్యేయంగా అన్ని పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తానని స్పష్టం చేశారు. కరీంనగర్ లో రూ.14 కోట్లతో నిర్మించిన



ఈ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. నాకు తెలిసి రాష్ట్రంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఇంత మంచి మార్కెట్ ఎక్కడా లేదనుకుంటానని అన్నారు. ఈ మార్కెట్ కరీంనగర్ ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. దీంతోపాటు కరీంనగర్ లోని ఇతర వార్డుల్లోనూ ప్రజల సౌకర్యార్థం మార్కెట్లను నిర్మించి అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో ప్రజలకు దూరాభారం తగ్గుతుందన్నారు. ట్రాఫిక్ సమస్య తగ్గుతుందన్నారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంకా సహకరించాలని కోరారు. అట్లాగే వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ నిధులను చెల్లించాల్సి ఉందన్నారు. వాటిని వెంటనే మంజూరు చేయాలని కోరారు. శుక్రవారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ కరీంనగర్ లో పర్యటించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగా 24 గంటలపాటు మంచి నీటి సరఫరా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ రావు హాజరు కాబోతున్నట్లు చెప్పారు. కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డులో నిర్వహించే సభకు ప్రజలంతా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

## కరీంనగర్ వార్త

## ఘనంగా బోస్ జయంతి వేడుకలు



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** సుభాష్ చంద్రబోస్ ఆయుధాలను సమకూర్చి ప్రత్యేక సైన్యం ఏర్పాటు చేసి స్వతంత్ర పోరాటం చేసిన మహనీయులని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని సుభాష్ నగర్ లో ఆయన విగ్రహానికి గురువారం నగర మేయర్ పూల మాల వేసీ ఘనంగా నివాళులు అర్పించారు. సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్య పోరాటంలో దేశం కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సంధర్బంగా మేయర్ మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ పౌజ్ సంస్థను స్థాపించి, భారత దేశ స్వాతంత్రం కోసం బ్రిటీష్ రాజ్ కి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారని గుర్తు చేశారు. ఇంతటి పోరాట పటిమను చూపిన సుభాష్ చంద్రబోస్ స్పూర్తితో ఆరోజుల్లో స్వాతంత్ర్య పోరాటాలు చేసి మన దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టారని అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతిలను జరుపుకొని స్మరించుకోవడం, పోరాటాలను గుర్తు చేస్కోవడం మన బాధ్యత అన్నారు. ఇదే స్పూర్తిని నేటి యువత తీస్కోని వారి బాటలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్ష కిరణ్మయి, మల్లేషం ,డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

**వివిధ శాఖల అధికారుల సమావేశంలో కలెక్టర్**



**కరీంనగర్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలో నేడు(శుక్రవారం) కేంద్ర పట్టణ అభివృద్ధి గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన అంబేద్కర్ స్టేడియంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, గీతాభవన్ సమీపంలో మల్టీపర్పస్ పార్క్, హౌసింగ్ బోర్డ్ కాలనీలో 24 గంటల తాగునీటి సరఫరా, కుమార్ వాడి ఉన్నత పాఠశాలలో స్మార్ట్ తరగతి క్లాసులను ప్రారంభించనున్నారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రూట్ మ్యాప్, ట్రాఫిక్ సమస్య, ప్రోటోకాల్, బందోబస్తు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. పబ్లిక్ మీటింగ్ వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వేదిక వద్ద ప్రోటోకాల్ సమస్య రాకుండా చూడాలన్నారు. తాగునీరు, సరిపడ కుర్చీలు ఏర్పాటు చేయించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్



అధికారులను ఆదేశించారు. మంత్రి ప్రారంభించే ప్రతిచోట స్టాండింగ్ బోర్డు, ఫోటో సెషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా చోట్ల శానిటేషన్, క్లీనింగ్ చేపట్టాలన్నారు. ఆయా రూట్లలో వీధులను స్వీపింగ్ యంత్రాలతో శుభ్రం చేయించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)ప్రఫుల్ దేశాయ్, నగర కమిషనర్ చాహత్ బాజ్ పేయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ మహేశ్వర్, నగరపాలిక ఎస్ఈ రాజ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఏర్పాట్లు పరిశీలన: అనంతరం కలెక్టర్ ఉన్నత అధికారులతో కలిసి అంబేద్కర్ స్టేడియంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్, మల్టీపర్పస్ పార్క్, హౌసింగ్ బోర్డు కాలనీ వాటర్ ట్యాంక్ పరిసరాలు, కుమార్ వాడి పాఠశాలలకు వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. పబ్లిక్ మీటింగ్ జరిగే వేదికను పరిశీలించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అతిథుల కోసం ఆర్అండ్ గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.

## పంచాయతీరాజ్ ఈఈ కుటుంబానికి కలెక్టర్ పరామర్శ



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్ కు గుండెపోటు రాగా అపోలో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించాడు. సమాచారం తెలుసుకున్న కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ లు గురువారం హాస్పిటల్ కు వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందడంపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు, ఫ్రీడమ్ ఫైటర్, మహోన్నతమైన నాయకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం కరీంనగర్లోని హౌసింగ్ బోర్డులో బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు. ముఖ్యంగా దేశ స్వతంత్రం కోసం నేతాజీ తీసుకున్న నిర్ణయాలతో నేడు భారతీయులు స్వేచ్ఛ వాయులు పీల్చగలుగుతున్నారన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను గోసపెట్టడమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన. ప్రజా పాలన గ్రామసభలు రసబాసగా మారుతున్నాయని, కాంగ్రెస్ అరకోరా పథకాలను అమలు చేసి ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటుందన్నారు. ఏడాది గడిచిన ఏ ఒక్క గ్యారెంటీ ఏ ఒక్క పథకం కూడా సక్రమంగా కాంగ్రెస్ అమలు చేయలేకపోయిందన్నారు. నేడు మళ్లీ ప్రజలను మోసం చేయడానికి ప్రజా పాలన గ్రామసభల పేరిట కొత్త నాటకాలు మొదలు పెట్టిందని ఆయన విమర్శించారు. ఏడాది కాలం క్రితం ప్రజల నుండి స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులకు నేటికీ మోక్షం కల్పించలేదని, నేడు మళ్లీ గ్రామసభల పేరిటప్రజాపాలన దరఖాస్తులను కాంగ్రెస్ ప్రభుత్వం స్వీకరించి ఏం చేస్తుందని ఆయన ప్రశ్నించారు.

# 317 జివోపై సబ్ కమిటీ ఏర్పాటు హర్షణీయం..

**ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం..**

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**
గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన 317 జీవో ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు కొరకరాని కొయ్యగా మారిందని, కొత్తగా ఏర్పాటయిన కాంగ్రెస్ ప్రభుత్వం 317 జీవో సబ్ కమిటీ ఏర్పాటు చేయడం ఆనందకరమని స్పౌజ్ ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మండల ఆనందం అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో స్పౌజ్ ఫోరం అధ్యక్షులు ఆనందం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందం మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నిరంతర కృషి వల్ల మరియు స్పౌజ్ ఫోరం రాష్ట్ర నాయకులు వివేక్, నరేష్, గడ్డం కృష్ణ, ఖాదర్, త్రివేణిలతో పాటు పిఆర్టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్విరామంగా పోరాటం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి స్పౌజ్

ఈ కార్యక్రమంలో స్పౌజ్ ఫోరం కరీంనగర్ జిల్లా కో కన్వీనర్ బుర్ర నాగరాజు, విజయలక్ష్మి,



జిల్లా జెఎసి చైర్మన్ జక్కోజు వెంకటేష్, చంద్రశేఖర్ రెడ్డి, కేతిరి శ్రీనివాస్ రెడ్డి, సరిత, ఉమాదేవి, రమేష్, లింగాల రాజు, స్వప్న, స్వర్ణలతతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాలాభిషేకంలో పాల్గొన్నారు.

## ఘనంగా పరాక్రమ దివస్ వేడుకలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



నేతాజీ 128వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఏబివిపి ఆధ్వర్యంలో పరాక్రమ దివస్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏబివిపి కార్యదర్శి జన్ను తేజ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని ప్రాణాలను తృణ ప్రాయంగా దేశం కోసం త్యాగం చేసిన గొప్ప మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్స్ కన్వీనర్ పెరుగు అభిలాష్, సంయుక్త కార్యదర్శి విజయ్, నగర ఉపాధ్యక్షులు భరత్, యశ్వంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## బిసి ఆజాది ఫెడరేషన్ జమ్మికుంట మండల అధ్యక్షుడిగా చందు యాదవ్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



బిసి ఆజాద్ ఫెడరేషన్ జమ్మికుంట మండల అధ్యక్షుడిగా మాచనపల్లి గ్రామానికి చెందిన వేల్పుల చందు యాదవ్ ని నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, జిల్లా కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మికుంట పట్టణంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఈ నియామకాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బిసిల హక్కుల సాధన కోసం గ్రామ గ్రామాన ఉద్యమాన్ని బలోపేతం చేయాలని, రానున్న రోజుల్లో బిసిల మహా పోరాటంలో భాగస్వామ్యం కావాలని కోరారు. నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శి రావుల రాజేష్, జిల్లా కన్వీనర్ చిలకమారి శ్రీనివాస్, అసెంబ్లీ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తాడూరి మల్లేష్, హుజురాబాద్ మండల అధ్యక్షులు పేరుమండ్ల కోటేశ్వర్ గౌడ్ లకు చందు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి ఈపకాయల సాగర్, నాగండ్ల నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ మార్కెట్ పాలక వర్గ 2వ సాధారణ సమావేశం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**
బోయినిపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అధ్యక్షతన పాలక వర్గం 2వ సాధారణ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు అందరూ కలిసి పలు అంశాల పట్ల చర్చించి తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎండి బాబు, అనుముల హరికృష్ణ, గుడి శేఖర్ రెడ్డి, కళ్లెపెల్లి సతీష్, మెరుపుల మహేష్, నీరటి ప్రదీప్, అద్దంకి రమేష్, రోమల అజయ్, ట్రేడర్ జక్కని సందీప్, మార్కెట్ కార్యదర్శి పి. రమణ, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఘనంగా సుభాష్ చంద్రబోస్ 137 వ జయంతి వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలో సుభాష్ చంద్రబోస్ 137వ జయంతి వేడుకలను బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వీధిలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొలకాని రాజు, జీడి మల్లేష్ మాట్లాడుతూ.... సుభాష్ చంద్రబోస్ కి జయంతి తప్ప వర్ధంతి లేని ఏకైక స్వాతంత్ర్య వీరుడని, దేశ యువతకి నాకు మీ రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానని, ఒక వ్యక్తి మరణించవచ్చు కానీ అతని ఆలోచన ఇంకో వంద మందికి స్ఫూర్తిని ఇస్తుందని యువతకు పిలుపునిచ్చారు. అతని మరణం ఇప్పటికి మిస్టరీగానే మిగిలిపోయిందని ఈరోజు తన పేరు మీద దేశవ్యాప్తంగా పరాక్రమ దివస్ గా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పం మధు, మోడం రాజు, ఇటుకాల స్వరూప, కొండ్ల నగేష్, రాచపల్లి ప్రశాంత్, కేశ స్వరూప, బూరుగుపల్లి రాము, శ్రీవర్థి అఖిల్, శ్రీవర్థి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, కొలకాని అరవింద్, గట్టు రాకేష్, ముకుంద సుధాకర్, అప్పల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన గ్రామ సభలో ప్రజల ఆగ్రహం

**- అర్హుల జాబితాపై నిలదీత**

**ముత్తారం, ప్రభాతవార్త.**
ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, కేశనపల్లి, మచ్చుపేట, అడవీ శ్రీరాంపూర్, హరిపురం, ఇప్పలపల్లి, ముత్తారం, మైదంబండ, పారుపల్లి, పోతారం గ్రామాల్లో అధికారులు గురువారం ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించారు. నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాలకు అర్హులైన లబ్దిదారుల జాబితాను అధికారులు ప్రకటిస్తూ ఈ గ్రామ సభలు చేపట్టారు. కాగా ముత్తారం పంచాయతీలో జరిగిన గ్రామ సభలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులను కాకుండా అనర్హులను ఎంపిక చేసి జాబితాలో ప్రకటించారని అధికారులను నిలదీశారు. అలాగే ఖమ్మంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన వారి పేర్లను చదవకుండా గ్రామంలో దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను చదవటం ఏమిటని ప్రశ్నించారు. ముత్తారం గ్రామంలో 1267 మంది దరఖాస్తు చేసుకోగా, 641 మంది జాబితాను మాత్రమే చదివి వినిపించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో చనిపోయిన వారి పేర్లు రావడం విశేషం. ఈ గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో మొత్తం 2528 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడిఓ సురేష్ తెలిపారు.

## ఆపదలో అండగా రిపోర్టర్ రాజేందర్

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**
ఓ గర్భిణీ స్త్రీ కి అత్యవసరంగా బ్లడ్ కావాలని తెలియజేయడంతో వేములవాడ పట్టణానికి చెందిన సంటి రాజేందర్ (రిపోర్టర్), చందుర్తి గ్రామానికి చెందిన నేరెళ్ల సాయి కృష్ణ అనే ఇద్దరు యువకులు స్పందించి రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఒకరి గూర్చి ఒకరు పట్టించుకోని ఈ రోజుల్లో సమాజం గూర్చి ఆలోచించి ఇలా ఇతరులకు రక్తదానం చేయడం పట్ల పలువురు యువకులను అభినందించారు.

## ఘనంగా పరాక్రమ దివస్ వేడుకలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**
నేతాజీ 128వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఏబివిపి ఆధ్వర్యంలో పరాక్రమ దివస్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏబివిపి కార్యదర్శి జన్ను తేజ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని ప్రాణాలను తృణ ప్రాయంగా దేశం కోసం త్యాగం చేసిన గొప్ప మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో నేటి యువత నడవాలని అన్నారు. ఈ



హుజూరాబాద వార్త

## ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తుంది

**వీణవంక, ప్రభాత వార్త:**



రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్ అన్నారు. మండలంలోని చల్లూరు, బేతిగల్, కొండపాక గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో అధికారులతో కలిసి లబ్దిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం శాసన సభ ఎన్నికల సమయంలో ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. అంతకు ముందు సభలో మండల అధికారులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందని వారు దరఖాస్తులు ఇవ్వాలని, అధికారులు ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, నాయకులు ఆలె మధుసూదన్, గడ్డం కుమార్, సోహెల్, ఏజాజ్ పాషా, లక్ష్మణ్, ఈదునూరి పైడి కుమార్, రాచపల్లి కుమార్, మేడగొని శ్రీనివాస్, ఆవాల రామకృష్ణ, వ్యవసాయశాఖ అధికారి, గ్రామ కార్యదర్శి, మండల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓడేడు మానేరు వంతెన బ్రిడ్జీ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

**- సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ డిమాండ్**

**ముత్తారం, ప్రభాతవార్త.**



పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు– జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం గర్మిళ్లపల్లిని అనుసంధానం చేస్తూ మానేరుపై చేపట్టిన బ్రిడ్జీ నిర్మాణం పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఐఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. మండలంలోని ఓడేడు బస్టాండ్ వద్ద వారు మాట్లాడుతూ ఓడేడు బ్రిడ్జీ నిర్మాణం వల్ల ఉమ్మడి వరంగల్, కరీంనగర్ జిల్లాలకు రవాణా సౌకర్యం కల్పించడమే కాకుండా దూరభారం తగ్గుతుందని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన బ్రిడ్జీ నిర్మాణం పూర్తి కావడం లేదని అన్నారు. పాలకుర్తి నిర్లక్ష్యంగా 8 ఏళ్లుగా బ్రిడ్జీ నిర్మాణానికి గ్రహణం పట్టిందని, చిన్న గాలివాన బీభత్సానికి బ్రిడ్జీ గర్డర్లు కూలిపోయాయని, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో నాణ్యత లోపించిందని అన్నారు. ఈ బ్రిడ్జీ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టినట్లయితే వరంగల్ జిల్లాకు వెళ్లాలంటే సుమారు 50 నుంచి 80 కిలోమీటర్ల వరకు దూర భారం తగ్గుతుందని అన్నారు. ఇప్పటికైనా వెంటనే బ్రిడ్జీ నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎలకటి రాజయ్య, రేణికుంట్ల శంర్, అంబాల అనిల్ కుమార్, ఆరకొండ రాజయ్య, రాజు, రాజేందర్ తదితరులున్నారు.

# ప్రజా పాలన గ్రామసభలు రస భస

**- అధికారులను నిలదీసిన ప్రజలు**

**- అనర్హుల పేర్లపై మండిపాటు**

ప్రభాతవార్త ఎలిగేడు:





కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డుల జారీ అర్హుల ఎంపిక గ్రామసభలు రసా బసగా మారాయి గురువారం ఎలిగేడు సుల్తాన్పూర్ ముప్పిడి తోట గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించగా ఎలిగేడు సుల్తాన్పూర్ లో అనర్హుల పేర్లు రావడం పై అధికారులను నిలదీశారు సుల్తాన్పూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్రావు బిజెపి నాయకులు ఎమ్మెల్యే అనుచరులు చెప్పిన పేర్లు మాత్రమే వచ్చాయని నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగాలని అధికారులను కోరారు ఎలిగేడు మండల కేంద్రంలో ఇల్లు లేక కిరాయి ఇళ్లల్లో ఉన్నవారికి ఒక్కరి కూడా లబ్ధిదారుల జాబితాలో పేర్లు రాలేదని ఇల్లు ఉన్న వారికే జాబితాలో పేర్లు వచ్చాయని అధికారులపై మండిపడ్డారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అనర్హులను ఎంపిక చేశారని అర్హులకు న్యాయం చేయాలని అధికారులను కోరారు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కవ్వంపల్లి సతీష్ మూగ ప్రజా పాలన గ్రామ సర్వేలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న గ్రామసభలో అర్హుల జాబితాలో పేరు రాలేదని వాపోయాడు పెళ్లయి పిల్లలు ఉన్న ఎంతోమందికి రేషన్ కార్డులు రాలేదని అధికారులను నిలదీయడంతో అర్హులందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వస్తాయని సర్ది చెప్పిన ప్రజలు వినకపోవడంతో జూలపల్లి ఎస్సై సనత్ కుమార్ రెడ్డి పోలీసులు జోక్యం చేసుకొని ప్రజలకు సర్ది చెప్పడంతో గొడవ సర్ది మణిగింది ఈ గ్రామ సభలో తహసిల్దార్ బషీరుద్దీన్ ఎంపీడీవో భాస్కరరావు వ్యవసాయ అధికారి ఉమాపతి కార్యదర్శులు అంజలి శివకుమార్ హరిబాబులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.




నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను ప్రేమచారిటుబల్ ట్రస్ట్, ఫర్ఫెక్ట్ ఎడ్యూకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని వాసవ్య విద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నినాదం పత్రికా సిఈఓ పూసాల మోహన్, టిబిజికెఎస్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్, తెలంగాణ అవతరణ పత్రికా ఎడిటర్ కిషోర్ యాదవ్‌లు పాల్గొని నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులకునేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రపై వ్యాస రచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థులకు తరగతి వారిగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతులతోపాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం బండి చంద్రమౌళి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్స్ సమస్యలను పరిష్కరించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్నో ఏళ్లుగా విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయాలని, వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని బిఎస్పి జిల్లా అధ్యక్షులు ఇరుకుళ్ల రాజనర్సయ్య డిమాండ్ చేశారు. ఆర్టిజన్స్‌ను కన్వర్షన్ చేయాలని పెద్దపల్లి ఎస్ఈ కార్యాలయం వద్ద ఆర్టిజన్లు 4వ రోజు గురువారం చేస్తున్న దీక్ష శిబిరాన్ని బీఎస్పీ నాయకులు సందర్శించి, మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో ఒకే విధమైన పని చేస్తున్న వారికి రెండు సర్వీస్ రూల్స్ ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ఆర్టిజన్స్ అందరినీ విద్యుత్ ఉద్యోగుల రూల్స్‌లో చేర్చి కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల గోపాల్ యాదవ్, కోశాధికారి పులిపాక బొందాలు, ప్రధాన కార్యదర్శి కాంపల్లి బాబు ఉండగా, దీక్షలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్టిజన్ కార్మికులు, టివిఎసి జిల్లా చైర్మన్ కిషన్ రెడ్డి, కన్వీనర్ మట్ట రాజు, కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్, ఫైనాన్స్ సెక్రటరీ దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి, కాంపల్లి రఘు, జడల సత్యం, దాడి శ్రీనివాస్ తదితరులున్నారు.



## జన్మదినం సందర్భంగా రక్తదానం

గోదావరిఖని, ప్రభాతవార్త.



తన జన్మదినం సందర్భంగా రామగుండం 44వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పీక భరత్ గురువారం రక్తదానం చేశారు. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో సర్జరీ నిమిత్తం బి పాజిటివ్ బ్లడ్ అవసరం ఉండగా కటుకు నాగయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదానం చేశారు. రక్తదానం చేసిన పీక భరత్‌ను 44వ డివిజన్ కార్పొరేటర్ ఎండి.ముస్తాఫా, సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ దూళికట్ట సతీష్, పీక అరుణ్ కుమార్ అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన జర్నలిస్ట్‌కు చేయూత

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మనం దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బండెల రాజశేఖర్ తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో పరిశీలించిన వైద్య బృందం పరిస్థితి చేజారకుండ ఉండటానికి రాజశేఖర్ కుడి కాలును తొలగించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజశేఖర్ కుటుంబానికి చేయూతనందించేందుకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలు రూ. 30,300, అలాగే నిత్యావసర సరుకులను గురువారం క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చింతకింది చంద్రమోళి, నారాయణదాసు అశోక్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు మండలం లోని చిన్నరాతుపల్లిలో రాజశేఖర్ ను పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. పెగడపల్లి సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ నిత్యావసర సరుకులు అందజేశారు. చేయూతనందించేందుకు సహృదయంతో ముందుకు వచ్చిన జర్నలిస్ట్ లకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు. ఇంకా దాతలెవరైనా ఉంటే రాజశేఖర్ కు అండగా ఉండటానికి ముందుకు రావాలని, నేరుగా రాజ శేఖర్ సెల్ నెంబరులో 9490099402 సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సలహాదారు కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి బెజ్జంకి నరేష్, ఉపాధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, వీరమల్ల విద్యాసాగర్ రావు, సభ్యులు నసీర్, జిలకర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## భూమిలేని రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



భూమి లేని రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం వర్తింపజేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. మండలంలోని మల్యాల గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభకు ముఖ్యఅతిధిగా హాజరైన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభల ద్వారా నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు అందిస్తుందన్నారు. జాబితాలో పేర్లు రాని లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. రేషన్ కార్డు విషయంలో గత ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి ఆదుకుంటుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 చొప్పున ఇవ్వబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, ఎంపీడీవో రామ్మోహన్ చారి ,తాసిల్దార్ ఎండి వకీల్,గ్రామ ప్రత్యేక అధికారి కోర్ మెర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, గజనవేణి సదయ్య, ఢ మునీర్,సబ్బానీ రాజమల్లు, మల్లారెడ్డి, దేవేందర్ రావు, మాదాసు సతీష్,బంగారి రమేష్, అల్లం దేవేందర్, రానవేనా శ్రీనివాస్,మరియు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే


సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు నాగుల మల్యాల తిరుపతి, శ్రీనివాస్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి పరామర్శించి ఆమె చిత్రపటానికి పులామాల వేసి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లింగారెడ్డి, అర్జున్ రావు, అశోక్ రావు, సురేందర్ రెడ్డి, నారాయణస్వామి తదితరులున్నారు

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని పురస్కరించుకొని పట్టణంలో స్థానిక ఐబి ఆవరణలో బిజెపి ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేసి,నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువత సుభాష్ చంద్రబోస్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగి వారిని ఆదర్శంగా తీసుకోవాలని పలువురు బిజెపి నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ,పట్టణ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు, నాయకులు కడారి అశోక్ రావు , మహేందర్, తిరుపతి, రాజేంద్రప్రసాద్, రాజు, తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి చివరి మడి వరకు సాగునీరు అందిస్తాం

### చరిత్రలో సువర్ణక్షరాలతో లిఖించదగ్గ ప్రకటనలు చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దశాబ్దాల సమస్య నారాయణపూర్ రిజర్వాయర్ ప్రాజెక్ట్ ..నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తాం, ముంపు బాధితులను ఆదుకుంటాం



**గంగాధర, ప్రభాత వార్త** గంగాధర మండలం మధురనగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో విలేకరుల సమావేశలో గంగాధర మండలంలోని నారాయణ పూర్ ప్రాజెక్టు దశాబ్దాల సమస్య. దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారాయి, పాలకులు మారిన ప్రాజెక్టు అభివృద్ధిపై ఎవరు దృష్టి సారించ లేదు. చాలామంది ఎమ్మెల్యేలుగా, స్వయంగా నారాయణపూర్ గ్రామం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన వారు ఉన్నారు. అయినా నారాయణ పూర్ ముంపు సమస్య పరిష్కారం కాలేదు. చొప్పదండి నియోజకవర్గం లోని పెండింగ్ ప్రాజెక్టులను అన్నిటినీ పూర్తి చేసి, చివరి మడి వరకు సాగునీరు అందజేస్తాం. నారాయణపూర్ గ్రామ ముంపు సమస్యలను పరిష్కరించి ఆదుకుంటాము. గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేయడానికి ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తోంది. గత పదేండ్లలో అప్పటి ప్రభుత్వం ఒక్క గ్రామ సభను కూడా నిర్వహించలేదు, ప్రజలకు కనీసం ఒక రేషన్ కార్డు అందించలేదు. గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభలకు విశేష స్పందన లభిస్తోంది. గ్రామ సభలకు వస్తున్న స్పందనను చూసి ఓర్చుకోలేక కొందరు బిఆర్ఎస్ బ్యాచ్ అసత్యపు ప్రచారం చేస్తూ రాక్షసానందం పొందుతోంది. ప్రజలు ఎవ్వరూ అసత్యపు ప్రచారాన్ని నమ్మి ఆందోళనకు గురికావద్దు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించి తీరుతాం. చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ ప్రకటనను చేశారు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నారాయణపూర్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని, నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా తీసుకుంటామని ప్రకటించి ఇక్కడి ప్రజలకు భరోసా కల్పించారు. చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని ప్రకటించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్.కు నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాం.ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనుకయ్య, కంకణాల రాజగోపాల్ రెడ్డి ,బుర్గు గంగన్న, అట్లా రాజశేఖరరెడ్డి, దోర్నాల శ్రీనివాసరెడ్డి, రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్,డైరెక్టర్లు రుద్ర మల్లేశం, పెంచాల చందు, మంత్రి మహేందర్, పడితే పల్లి కిషన్, కొల ప్రభాకర్, గంగాధర సుదర్శన్,మ్యాక వినోద్,వేముల అంజి , గుజ్జుల బాపురెడ్డి, బత్తిని సత్తయ్య, నగేష్, మేర్గ కొండయ్య,కోల పురం లక్ష్మణ్, అల్వాల తిరుపతి, రామ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వొడ్నాల యగ్నేష్, రోహిత్ రెడ్డి, అనిల్ , సంపత్ అంగిరేకుల నరేష్ పాల్గొన్నారు.

# సుభాష్ చంద్రబోస్ త్యాగం మరువలేనిది

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి




**చొప్పదండి ప్రభాతవార్త** చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మహనీయులు నేతాజి సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా చేసిన పోరాటంలో సుభాష్ చంద్రబోస్ గారి త్యాగం మరువ లేనిదన్నారు.వారికి మొదటి ప్రాధాన్యత దేశం మాత్రమేనని తర్వాతనే నేను, నా కుటుంబం ఆనుకునే గొప్ప మహోన్నత వ్యక్తిత్వం కలవారన్నారు. దేశం కోసం చావడానికైనా సిద్ధంగా ఉండాలని, లేకుంటే దేశంలో బ్రతికే హక్కు ఎక్కడిదన్న గొప్ప దేశ భక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారని కొనియాడారు. కార్యక్రమంలో డీసీసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేశ్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్ గారు, వొళ్ళల కృష్ణహరి,గుర్రం రమేష్ గౌడ్, మునిగాల సుధాకర్ గౌడ్, నేరుమాట్ల మల్లేశం,తొడేటి డేవిడ్, దుస కైలాషపతి, పళూరి ప్రసాద్, చికట్ల గంగరాజు, యమ తిరుపతి,అజయ్ బాబు, కృతం పురుషోత్తం,ఆకుల సురేష్ , జహంగీర్, నెంబర్ కనకయ్య,రజాక్,గడమల్ల గంగారం,ఇరుకుల్ల సంతోష్, బండారి రాజేష్ గొల్లె సంపత్ కల్యాణపు శ్రీనివాస్, ఇసారపు అజయ్ తోడేటి విద్యా సాగర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# నెరవేరిన కాసారం ప్రజల చిరకాల స్వప్నం



**గంగాధర, ప్రభాత వార్త** గంగాధర మండలం కాసారం గ్రామ ప్రజల నిరీక్షణకు తెరపడింది. గ్రామ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరింది. కాసారం నుండి గర్శకుర్తి వరకు బీటీ రోడ్డు వేయిస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం రోడ్డు నిర్మాణానికి రూ. 2.50 కోట్ల నిధులు మంజూరి చేయించారు. అధికారులను, కాంట్రాక్టర్ ను సమన్వయం చేస్తూ యుద్ధ ప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయించారు. ప్రభుత్వాలు మారిన,పాలకులు మారిన కాసారం రోడ్డును పూర్తి చేస్తామని ఇచ్చిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయి. ఏ నాయకుడు కూడా రోడ్డు నిర్మాణం పై దృష్టి పెట్టలేదు. చొప్పదండి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రోడ్డు నిర్మాణంపై దృష్టి పెట్టారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయించి మరోసారి తన చిత్తశుద్ధిని చాటుకున్నారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. గురువారం గంగాధర మండలం కాసారం వద్ద నూతనంగా వేసిన రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యేసత్యం చొప్పదండి నియోజకవర్గం లోని పల్లెల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కాసారం గ్రామ ప్రజల చిరకాల స్వప్నం కాసారం గర్షకుర్తి రోడ్డు నిర్మాణం పూర్తి చేయడమని తెలిపారు. ఎన్నికల సమయంలో ఈ గ్రామానికి వచ్చినప్పుడు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆరోజు ఇచ్చిన హామీని గుర్తు పెట్టుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నియోజక వర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి పదంలో నిలుపు తామని పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనుకయ్య, కంకణాల రాజగోపాల్ రెడ్డి ,బుర్గు గంగన్న, అట్లా రాజశేఖరరెడ్డి,దోర్నాల శ్రీనివాసరెడ్డి, రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్ , జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్, డైరెక్టర్లు రుద్ర మల్లేశం, పెంచాల చందు, మంత్రి మహేందర్, పడితే పల్లి కిషన్, కొల ప్రభాకర్, గంగాధర సుదర్శన్,మ్యాక వినోద్,వేముల అంజి , గుజ్జుల బాపురెడ్డి, బత్తిని సత్తయ్య, నగేష్, మేర్గ కొండయ్య,కోల పురం లక్ష్మణ్, అల్వాల తిరుపతి, రామ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వొడ్నాల యగ్నేష్, రోహిత్ రెడ్డి, అనిల్ , సంపత్ అంగిరేకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్నకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా గడమల్ల

**గంగారం చొప్పదండి ప్రభాతవార్త** మండలంలోని ఆర్నకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడిగా గడమల్ల గంగారాం ను నియమిస్తూ చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. రాబోవు రోజుల్లో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. తన నియామకానికి సహకరించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారికి గంగారాం కృతజ్ఞతలు తెలియజేశారు.



# చొప్పదండి వార్త



## రత్నసాగర్ లో గురుకుల కోచింగ్

**చొప్పదండి ప్రభాతవార్త**

చొప్పదండి పట్టణంలోని రత్నసాగర్ నవోదయ ఐఐటి కోచింగ్ సెంటర్లో గురుకుల కోచింగ్ ను అందిస్తున్నట్లు వ్యవస్థాపకులు రత్నసాగర్ కోచింగ్ సెంటర్ చీఫ్ అడ్వైజర్ సంభోజిత్ శేఖర్ తెలిపారు.ఈ మేరకు ఈనెల 27 నుండి గురుకులంలో ఐదో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు షార్ట్ టర్మ్ కోచింగ్అందిస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు దీనితోపాటు సాయంత్రం 10వ తరగతి లోపు విద్యార్థులకు సీబీఎస్సీ ఐఐటి తదితర విషయాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు ఆసక్తి కలిగిన విద్యార్థులు కోచింగ్ సెంటర్లో సంప్రదించాలని తెలిపారు మరిన్ని వివరాలకు9705185826 సెల్ నంబరు నుసంప్రదించాలని కోరారు

## క్రీడల ద్వారా స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడతాయి..

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**చొప్పదండి ప్రభాతవార్త** క్రీడలు ఆడడం వలన స్నేహపూర్వక సంబంధాలు ఏర్పడ తాయని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని అర్నకొండ గ్రామంలో విలేజ్ టీ టెన్ బ్లాస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా సన్మార్గంలో నిలవాలని సూచించారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం పెరుగుతుందని అన్నారు. క్రీడా పోటీల ద్వారా ఇతర గ్రామాల నుండి వచ్చిన వారితో స్నేహపూర్వక సంబంధాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, నాయకులు సి పెల్లి గంగయ్య, బత్తిని సంపత్, పుల్కం గంగయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు

## చెరువులోని కరెంటు మోటార్లు తొలగించాలని ఆందోళన

**చొప్పదండి ప్రభాతవార్త**



చొప్పదండి మండల పరిధిలోని రాగంపేటలో ఉన్న చెరువులో వేసిన కరెంటు మాటలను తొలగించాలని పలువురు మత్స్యకారులు రైతులు ఆందోళన చేశారు ఏ మేరకు మత్స్యకారులు చెరువు వద్దకు వెళ్లి కరెంటు మోటార్లను తొలగించాలని ప్రయత్నం చేయగా సంఘటన స్థలానికి చొప్పదండి ఎస్సై గొల్లపల్లి అనూష చేరుకొని ఇరువర్గాలతోమాట్లాడారు రైతులు మత్స్యకారులు ఆందోళన చేయవద్దని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టిలో ఉందని కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటారని చెప్పారు చెరువులోని నీటిని దేశాయిపేట లక్ష్మీపూర్ తదితర గ్రామాలకు నీటిని తరలిస్తున్నారని దానివలన చెరువులో నీరు తగ్గి చేపలు ఎదుగుదల తగ్గుతుందని మత్స్యకారులు ఆందోళన చెందారు కలెక్టర్ ఆదేశాల మేరకుచర్యలు ఉంటాయని ఎస్ఐ చెప్పడంతో సమస్య సద్దుమణిగింది

# అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో గురువారం జరిగిన ప్రజా పాలన గ్రామసభకు ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు. దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. గతంలో లాగ నాలుగు గోడల మధ్య లబ్ధిదారుల ఎంపిక చేయడం లేదని, ప్రజా మధ్య వారి సమక్షంలో లబ్ధిదారులకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.. గత పది సంవత్సరాలుగా ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూసిన బీఆర్ఎస్ సర్కార్ ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తు ముందుకు పోతున్నామన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేలు వారి ఖాతాల్లో జమ, పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పెంపు వంటి సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి అందించడం జరుగుతుందని చెప్పారు. పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు.గతంలో ఎమ్మెల్యే కోటా కింద ,మంత్రుల కోటా కింద ఇండ్లు ఇచ్చారని కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3500 ఇండ్లు ప్రజా కోటా కింద పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.. ఏ సమస్యలు ఉన్నా వాటికి పరిష్కారం చేస్తూ ముందుకు పోతున్నామన్నారు.. ముంపు గ్రామాల్లో 3600 పై చిలుకు ఉన్నా దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలిస్తుందని వాటిని త్వరలోనే శాశ్వత పరిష్కారం అవుతుందని చెప్పారు.. నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినా తర్వాత సన్నం బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు.. ఇప్పటికే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆడ తల్లులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంపు,200 యూనిట్ల విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.. ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించడానికి మంత్రివర్యులు శ్రీధర్ బాబు తో ఇప్పటికే మాట్లాడటం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు పిల్లి కనకయ్య తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు

## అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి బైండవర్

చందుర్తి జనవరి 23 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రానికి చెందిన పోతరాజు రవి అనే వ్యక్తిని గురువారం తాహా సిల్దార్ శ్రీనివాస్ ముందు బైండవర్ చేసినట్లు చందుర్తి ఎస్ఐ,అంజయ్య తెలిపారు, రవి గత వారం రోజుల క్రితం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో భాగంగా ఇదే గ్రామానికి చెందిన జగన్ అనే వ్యక్తిపై దాడికి ప్రయత్నించడమే కాకుండా జగన్ ఇంటికి వెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాధితుని ఫిర్యాదు మేరకు రవిని బైండవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

చందుర్తి జనవరి 23 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో బీజేపీ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ రాంరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య చరిత్రలో సుభాష్ చంద్రబోస్ కృషి మరువలేనిదని,మన దేశానికి ఆజాద్ హిందూఫౌజ్ అనే సైనిక దలాన్ని ఏర్పాటుచేసి బ్రిటీషర్ల గుండెల్లో భయాన్ని నింపిన వీరుడు చంద్రబోస్ అని, వారి సేవలను కొనియాడారు.నేటి తరానికి బోస్ జీవిత విశేషాలను చెప్పాల్సిన భాధ్యత మనందరిదీ అని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పొంచేట్టి రాకేష్,నాయకులు చింతకుంట గంగాధర్,పుప్పాల మోహన్ రెడ్డి, అయోధ్య పర్శరాములు, చింతకుంట సాగర్,బోడిగే శంకరయ్య,దారం రాజశేఖర్ రెడ్డి, మారుపాక సాగర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మల్యాల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద సేవా సమితి సభ్యులు ప్రసాద్, సతీష్ సుధాకర్ దివ్యసాగర్ మధు సుమన్ గంగాధర్ నరేందర్ శ్రీనివాస్ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తి బైండవర్

చందుర్తి జనవరి 23 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రానికి చెందిన పోతరాజు రవి అనే వ్యక్తిని గురువారం తాహా సిల్దార్ శ్రీనివాస్ ముందు బైండవర్ చేసినట్లు చందుర్తి ఎస్ఐ,అంజయ్య తెలిపారు, రవి గత వారం రోజుల క్రితం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో భాగంగా ఇదే గ్రామానికి చెందిన జగన్ అనే వ్యక్తిపై దాడికి ప్రయత్నించడమే కాకుండా జగన్ ఇంటికి వెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించడంతో బాధితుని ఫిర్యాదు మేరకు రవిని బైండవర్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రోడ్డు భద్రత అందరి బాధ్యత

**ఎస్సై ప్రశాంత్ రెడ్డి**

కోనరావుపేట జనవరి 23. ప్రభాతవార్త:



రోడ్డు ప్రమాదాలను నియంత్రించాల్సిన బాధ్యత అందరిపై ఉందని కోనరావుపేట ప్రశాంత్ రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం కోనరావుపేట ప్రధాన రహదారిపై గుంతలను పూడ్చి, ప్రమాదకర మలుపుల వద్ద రోడ్ సేఫ్టీ, భారీకేడ్స్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వాహనదారులు రోడ్డు నియమాలను పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలను పాఠశాల ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నేతాజీ దేశానికి చేసిన సేవలకు ప్రతి భారతీయుడు గర్వపడాలి

**– బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:

దేశ స్వాతంత్రం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన సేవలకు ప్రతి భారతీయుడు గర్వపడాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అన్నారు. స్వాతంత్ర సమరయోధులు సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు డా. రాపెల్లి శ్రీధర్, బిజెపి నాయకులతో కలిసి ఆయన సుభాష్ నగర్ లోని సుభాష్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ... చరిత్రలో జయంతి తప్ప వర్ధంతి లేని మహనీయుడు, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. యువతలో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నింపిన మహనీయున్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశ భక్తి, సంస్కృతి, సేవ లాంటివి ప్రతి ఒక్కరిలో ఉండాలని, మనం నేతాజీకి ఇచ్చే నిజమైన నివాళి ఇదేనంటూ ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి రేగుల మల్లికార్జున, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, సీనియర్ నాయకులు సంటి అంజిబాబు, సంటి మహేష్, కృష్ణ స్వామి, రేగుల రాజు, నామాల శేఖర్, బిల్లా కృష్ణ, బోనాల శివ, యస్వంత్, న్యాత మహేష్, రంజిత్ రెడ్డి, సిహెచ్ శివ, తడుక రాజు, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుంది

**-వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని, వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామంలో గ్రామసభకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు రాని ప్రజలు అధైర్యపడవద్దని , ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పేద ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

చందుర్తి,జనవరి 23 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వై.శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మార్చిలో నిర్వహించే వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అధ్యాపకులు కళాశాలలో 90 రోజుల ప్రణాళికలు అమలు చేసి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపెట్టాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళికతో చదివి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని,విద్యార్థి దశలోనే ఇంటర్మీడియట్ విద్య కీలకమైంది అన్నారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దేవరాజం, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలకు ఆర్థిక సహాయం

చందుర్తి జనవరి 23 ప్రభాతవార్త:



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న క్రీడ పోటీలకు ఎన్నారై రాజు రూపాయలు 10 వేలు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసరి శ్రీనివాస్ నాయకులు ప్రసాద్, సతీష్,సుధాకర్, దివ్యసాగర్, మధు,సుమన్,మధు,గంగాధర్, నరేందర్, శంకర్,శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు

# వేడెక్కిన గ్రామసభలు

## సంక్షేమ పథకాల ఎంపికలో పారదర్శకత లేదని ప్రతిపక్షాల ఫైర్

రామగిరి ప్రభాతవార్త:





మండలంలో గురువారం జరిగిన గ్రామసభలు వేడెక్కాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం లో భాగంగా నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించుకోవడానికి గ్రామ సభలను ఏర్పాటు చేసింది. ఈ క్రమంలో గురువారం రోజు బేగంపేట, నవాబుపేట ,నాగేపల్లి, చందనాపూర్ ,లొంక కేసారం గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ లో భాగంగా గురువారం ప్రారంభమైన పలు గ్రామ సభల్లో గందరగోళం నెలకొంది. సంక్షేమ పథకాల కోసం ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులను ఇప్పటికే పరిశీలించి ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాలను ఈ సభలో చదివి వినిపించారు. జాబితాలో పేర్లు లేని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు చేసుకున్న వారి నుండి వాటిని స్వీకరించారు. ఈ క్రమంలో పలుచోట్ల గందరగోళం, నిరసనలు వ్యక్తమయ్యాయి. పలుచోట్ల నిరసనలు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మరియు ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అర్హులను ఎంపిక చేయలేదని నాగేపల్లి గ్రామ సభలో గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు. రేషన్ కార్డు లిస్టులో పారదర్శకత లోపించిందని బిఆర్ఎస్ నాయకులు అభ్యం తరాలు వ్యక్తం చేశారు. దీంతో ఈ గ్రామ సభ కొంత గందరగోళానికి దారితీసింది. కొత్త రేషన్ కార్డుల పై నిరశ కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారిలో చాలామంది పేర్లు ఈ లిస్టులో రాలేదు. దీంతో దరఖాస్తుదారులకు నిరాశే ఎదురైంది. మళ్లీ దరఖాస్తులు చేసుకోండి రెండో విడతలో అందరికీ రేషన్ కార్డులు వస్తాయని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ దరఖాస్తుల స్వీకరణ అనేది నిరంతర ప్రక్రియ అని ,అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని అధికారులు ఈ సందర్భంగా ప్రజలకు తెలియజేశారు.

## నిరుద్యోగ యువతకు చేరువ అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ

– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

– టాస్క్ కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ నిరుద్యోగ యువతకు చేరువ అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లిలోని ఎంపిడిఓ ప్రాంగణంలో ఏర్పాటు చేసి టాస్క్ రీజనల్ సెంటర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ద్వారా 2 బ్యాచ్‌లకు శిక్షణ అందించామని, ప్రభుత్వం 3వ బ్యాచ్‌క ట్రైనింగ్ జరుగుతుందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా 18 సంవత్సరాల నిండిన యువత శిక్షణ పొందవచ్చని, ఇక్కడ ఇంజనీరింగ్ ఫార్మసీ, డిగ్రీ, ఐటిఐ, డిప్లమా వంటి కోర్సులు చదివని యువతకు అవసరమైన స్టాఫ్ స్కిల్స్, నైపుణ్య శిక్షణను అందించేందుకు ఈ టాస్క్ సెంటర్ ఉపయోగ పడుతుందని, దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రీజనల్ హెడ్ కం ట్రైనర్ డాక్టర్ టి.కౌసల్య బాయ్ తదితరులున్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

కొనరావుపేట, ప్రభాతవార్త.

భారత స్వాతంత్ర యోధుడు సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని కొనరావుపేట మండలంలోని ధర్మారంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు మిర్యాలకర్ బాలాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎనలేని పోరాటం చేసిన మహనీయుడు, ఓటమి ఎరుగని ధీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మూత్ అధ్యక్షులు కొమ్ము తిరుపతి, మాలెబోయిన విజయ్, మైలారం వెంకటేష్, అనవోయిన అభిషేక్, బాబు, కనకరాజు, శేఖర్, ప్రశాంత్ తదితరులున్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర కీలకం

వేములవాడ, ప్రభాతవార్త.

ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర కీలకమని వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. టియుడబ్ల్యూజె ఐజెయు 2025 డైరీని గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవడంలో జర్నలిస్టుల పాత్ర అభినందనీయమని అన్నారు. స్థానిక జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె ఐజెయు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దండి సంతోష్ కుమార్, రాష్ట్ర కౌన్సెల్ సభ్యులు దాసరి దేవేందర్ లీగల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు రేగుల దేవేందర్, జిల్లా కార్యదర్శి ముత్యం, వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నూగోరి మహేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాముల శ్రీధర్, సీనియర్ జర్నలిస్ట్ కలీం పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీ గంప రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాకేష్ పాల్గొన్నారు.

## బ్రిటీషు వారిని గడగడలాడించిన భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ

– ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త.



బ్రిటీషు పాలనలో మగ్గిపోతున్న ప్రజలకు అండగా నిలిచి, బ్రిటీషు వారిని గడగడలాడించిన భరత మాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీని వాస్ అన్నారు. భారత స్వాతంత్ర సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళి అర్పించారు. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్‌లోని సుభాస్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంకుశ బ్రిటీషు పాలకులను ఎదురించేందుకు తనదైనా పంథాలో పోరాడిన దేశ భక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్‌కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, ఇప్పపూల అజయ్, వంగళ శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి, గూడూరి మధు, కూరగాయల కొమురయ్య, కొక్కుల బాలకృష్ణ, తోట రాజు, మస్తాన్ తదితరులున్నారు.

## మానువాడలో గ్రామసభ

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలంలోని మానువాడ గ్రామంలో గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామసభలో ఎంపీడీవో జయశీల పాల్గొని ప్రతి ఒక్కరు గ్రామసభను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతి సెక్రెటరీ రాజశ్రీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్నేహ ఫౌండేషన్ వ్యవస్థాపకుడి జన్మదిన వేడుకలు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం కానిపర్తి ప్రాథమిక పాఠశాలలో స్నేహ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఫ్యాన్లు, నీటి సౌకర్యం, పుస్తకాలు, పెన్నులు అందజేస్తూ విద్యార్థులకు శ్రీనివాస్‌రెడ్డి నిస్వార్థ సేవలందిస్తున్నారని కొనియాడారు. అతనికి మంచి ఆరోగ్యం, దీర్ఘాయువు కోసం ప్రార్థిస్తూ ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.




## కరాటే పోటీలలో ప్రతిభ చాటుతున్న ఎంపీపీఎస్ విద్యార్థులు

మంథని,జనవరి 23, ప్రభాతవార్త:



మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్ పేట్ తెనుగుగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులు ఆల్ ఇండియా కరాటే పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల జరిగిన బెల్ట్ టెస్ట్ లలో పాఠశాలకు సంబంధించిన 8 మంది విద్యార్థులు వివిధ స్థాయిలలో అద్భుతమైన పాటవాన్ని చూపించి రకరకాల బెల్టులను బంగారు, వెండి, కాంస్య పథకాలను సాధించారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు కరాటే శిక్షణ ను ఇస్తున్న శివాని మాస్టర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బహుత్ కిషోర్, ఉపాధ్యాయుడు లోకే రాజ్ పవన్ లు అభినందిస్తూ వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తూ పిల్లల ప్రావీణ్యత కు తోడ్పడుతున్నారు. తెనుగుగూడెం పాఠశాల నుండి విద్యార్థులు కరాటే పోటీల్లో పథకాలు సాధించడం పట్ల స్థానికులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులను మరిన్ని క్రీడా పోటీలలో పాల్గొనేలా ఉపాధ్యాయులు సిద్ధం చేస్తున్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన ఆర్జీ3 ఇంచార్జ్ జి.యం

రామగిరి ప్రభాతవార్త:



ఈ నెల 26న స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం రామగుండం3 ఏరియా ఇంఛార్జ్ జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి పరిశీలించారు. క్రీడా ప్రాంగణంలో వేడుకల నిర్వహణ కోసం సివిల్, సెక్యూరిటీ, ఎలక్ట్రికల్ విభాగాల ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు అందించారు. వేడుకల్లో పాల్గొననున్న విద్యార్థులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిర్దేశించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ షబ్బీరొద్దీన్, అధికారులు గుర్రం శ్రీహరి, కోల శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబి ట్రాప్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రిటైర్డు ఉపాధ్యాయునికి రావాల్సిన ఏరియర్స్ డ్రా చేసుకునేందుకు అవసరమైన బిల్లులు సిద్ధం చేసేందుకు లంచం అడిగిన ఎస్‌టిఓ, సబార్డినేట్‌లను ఎసిబి అధికారులు గురువారం పట్టుకున్నారు. సంఘటన వివరాల్లోకి వెళ్తే... పదవీ విరమణ పొందిన ఓ ఉపాధ్యాయుడు తన పెన్షన్ తాలూకు ఏరియర్స్‌తోపాటు ఇతరత్రా బెనిఫిట్స్‌కు సంబంధించిన డబ్బులను డ్రా చేసుకునేందుకు బిల్లులు మంజూరు చేయాలని పెద్దపల్లి జిల్లా రామగుండం సబ్ ట్రెజరీ ఆఫీసర్‌ను కోరగా, లంచం అడిగారు. దీంతో రిటైర్డు టీచర్ కరీంనగర్ ఎసిబి డీఎస్పీ వెంకట రమణ మూర్తిని కలిసి రామగుండం ఎస్‌టిఓ ఆఫీస్‌లో లంచం అడిగిన విషయాన్ని వెల్లడించారు. దీంతో గురువారం రిటైర్డు టీచర్ ఎస్‌టిఓ మహేశ్వర్, సబార్డినేట్ పవన్ లంచం తీసుకుంటుండగా, ఎసిబి అధికారులు పట్టుకున్నారు. కెమికల్ టెస్ట్ అనంతరం వాంగ్మూలాలు తీసుకున్న ఎసిబి అధికారులు నిందితులను కరీంనగర్ ఎసిబి స్పెషల్ కోర్టులో హాజరు పర్చనున్నారు. పూర్తి వివరాలు తెలియ రావాల్సి ఉంది.

# అర్హులకు ప్రభుత్వ పథకాలు మంజూరు చేయాలి

గొల్లపల్లి ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా అందజేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు ఆవారి చందు ఆద్వర్యం లో తాహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు,ఇందిరమ్మ గృహాలు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా పేరుతో ప్రజలను మోసం చేస్తుందని మంజూరు లిస్టులు గ్రామ సభలలో ప్రదర్శించటం వల్ల గ్రామాల్లో గందరగోళ పరిస్థితి నెలకొందని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులందరికి గ్రామసభలలో సంక్షేమ పథకాల మంజూరుకు ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల



యూత్ అధ్యక్షుడు చెవుల రవీందర్, ఉపాధ్యక్షులు కూన రాజేందర్ ,మాటెటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పలువురికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శ

గొల్లపల్లి ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న మరియు అనారోగ్యం ఇతర కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన మాజి మంత్రి కోప్పుల ఈశ్వర్.

మండలంలోని గోవిందు పల్లెకు చెందిన కాలువ పెద్ద రాజయ్య కు శస్త్ర చికిత్స జరగగా వారిని అలాగే గొల్లపల్లి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కట్ట రాజేశ్వరరావు,నరసాపురం లక్ష్మి,ఇడగోటి కనకయ్యలు అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల జలంధర్,మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం,ఫాక్స్ చైర్మన్ గంధే మాధవరావు,మాజి జిల్లా రైతు బందు సమితి సభ్యులు ఓరగంటి అశోక్ రావు,ఏఎంసీ మాజీ చైర్మన్ కాంపెల్లి హనుమాన్లు,మాజి వైస్ చైర్మన్ కనుకుట్ల లింగారెడ్డి,మాజీ సర్పంచులు అలిశెట్టి రవీందర్, కందుకూరు సత్తయ్య, మాజీ ఉప సర్పంచ్‌లు మారం రాజశేఖర్,ఎడ్మల మల్లారెడ్డి,ఫ్యాక్స్ డైరెక్టర్ కచ్చు కొమురయ్య, మండల యూత్ అధ్యక్షులు చెవుల రవీందర్, ఉపాధ్యక్షులు కూన రాజేందర్,నాయకులు మ్యాకల లింగారెడ్డి, కలకోట సత్యం, సామల వీరస్వామి, భోజనపు శ్రీనివాస్, కోమల్ల జలంధర్, ఏరవేణి కన్ను, గోలి గంగారెడ్డి,కొక్కు ఆంజనేయులు,కాల్వ మనోజ్ తదితరులు ఉన్నారు

## ఎర్రగుంటపల్లి గ్రామ సభలో రసభస

-అధికారులు నిలవేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త మోహన్

ధర్మారం ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో రైతు వేదికలో గురువారం రోజు నాలుగు పథకాల అమలుకు నిర్వహించిన గ్రామ సభ రసా బసా గా సాగింది. హాజరైన అధికారులను గ్రామ ప్రజలు నిలదీశారు లిస్టులో అర్హులైన పేర్లు ఎందుకు రాలేదని సర్వే పూర్తిగా అవకతవకలతో రూపొందించబడిందని అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని ప్రజలు అధికారులను నిలదీశారు, బారాస సీనియర్ నాయకులు మాట్లాడుతూ నమ్మి ఓటేసినందుకు శిక్ష అనుభవిస్తున్నామని ప్రజా పాలన అంటే ఇదేనా అని ప్రశ్నించారు, కాంగ్రెస్ పార్టీ అంటే ఇదేనా ప్రజలను మోసం చేయడానికి ప్రభుత్వం ఏర్పడిందా అని అధికారులను నిలదీశారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను గుర్తించి పథకాలు అమలు చేయాలని కోరారు.

## బి బి కే ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ

గొల్లపల్లి ప్రభాతవార్త :



పేదలకు తోచిన రీతిన సాయ మందించడంలోనే ఆత్మసంతృప్తి కలుగుతుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి అన్నారు. జగిత్యాల లోని



వాల్మీకి ఆవాసం సేవా భారతి లో భీమ్ రాజ్ పల్లి బొమ్మెన కుమార్ ( బి బి కే ) ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతలు ఎరసాని శ్రవణ్ కుమార్, పరిణిత దంపతుల సహకారంతో 74 మంది నిరుపేదలకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంత కుమారి చేతులమీదుగా గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులు తాము పేదవాళ్ళము తల్లిదండ్రులు లేని వాళ్ళము అని భావించకుండా పట్టుదలతో చదివి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నతమైన కొలువులు సాధించాలని సూచించారు. పలు సేవా కార్యక్రమాలద్వారా ఎంతోమంది యువతకు బి బి కే ఫౌండర్ చైర్మన్ బొమ్మెన కుమార్ స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఆయన పేదలకు చేస్తున్న సేవల పట్ల అభినందించారు. భవిష్యత్తులో మరింత సేవా కార్యక్రమాల ద్వారా పేదల జీవితాల్లో బి బి కే ట్రస్ట్ ఫౌండేషన్ వెలుగులు నింపాలని కోరారు.ఈ కార్యక్రమంలో బి బి కే ఫౌండర్ బొమ్మెన కుమార్ మాధవి దంపతులు, సంపూర్ణ చారి, అంజి, మల్లేశం, హరీష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు పేరు రాలేదని బాధితుల నిలదీత

బుగ్గారం ప్రభాతవార్త 23 జనవరి:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం పలు ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం కోసం చేపట్టిన సిరికొండ వెల్గొండ గ్రామ సభ రసాభాసాగా ముగిసింది. ఇండ్లు ఉన్న వారు, ధనికుల పేర్లు ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో వచ్చాయని, అర్హులు నష్టపోయారని పలువురు బాధితులు అధికారులను నిలదీశారు. పేర్లు రాని వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని అధికారులు వారికి సర్దిచెప్పారు. ఈ సందర్భంగా వెల్గొండ ప్రత్యేకాధికారి మాట్లాడుతూ.. కొత్త రేషన్ కార్డుల కోసం 84 మంది, రేషన్ కార్డుల్లో పేర్లు చేర్చడం కోసం 181 మందితో జాబితా తయారు చేసినట్టు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం మొత్తం 397 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం 105 మందితో లిస్ట్ వచ్చిందని అన్నారు. గ్రామ కార్యదర్శి శైలజ గారు జాబితాలో వచ్చిన పేర్లను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బాధితుల నిరసన మినహా, కార్యక్రమం మొత్తం ప్రశాంత వాతావరణంలోనే జరిగింది.

## గ్రామ సభలో అధికారులను నిలదీసిన ప్రజలు

గొల్లపల్లి ప్రభాతవార్త. :

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలకు సంబంధించి అర్హులను ఎంపిక చేసేందుకు గ్రామసభలు నిర్వహి స్తుండగా అర్హులను ఎంపిక చేయకుండా అనర్హులను పథకాలలో ఎంపిక చేశారని ప్రజలు గ్రామసభలలో నిరసన వ్యక్తం చేస్తు నిలదీస్తున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు పథకాలు రేషన్ కార్డులు, ఇందిరమ్మ గృహాలు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను ఎంపిక చేసేందుకు గ్రామ సభలు నిర్వహిస్తుండగా గొల్లపల్లి మండలంలోని శ్రీరాముల పల్లెలో గ్రామ సభలో అర్హుల జాబితాను ప్రదర్శించగా వారు ప్రదర్శించిన జాబితాలో గుంట భూమి లేని వారి పేరు లేదని భవనాలు ఉన్నవారికి ఇందిరమ్మ గృహం లో ఎంపిక చేశారని గ్రామ ప్రజలు అధికారులను నిలదీశారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించలేదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.దీంతో అర్హులందరికీ పథకాలు అందజేస్తామని అర్హత ఉన్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తాహసిల్దార్ వరందన్ గ్రామస్తులకు సూచించటంతో శాంతించారు.గ్రామ సభలో పంచాయతి కార్యదర్శి రాజ్ కిషన్,అధికారులు పాల్గొన్నారు

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

ధర్మారం ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలో యువత దేశభక్తిని పెంచుకోవాలి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ధర్మారం శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఖేలో భారత్ క్రీడోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ధర్మారం ఎస్సై లక్ష్మణ్ గారు పాల్గొని నేతాజీ చిత్రపటానికి పూలమాల చేయడం జరిగినది. అనంతరం క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మరణం లేని మహావీరుడు, భరత మాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తిగా దేశంకోసం యువత తెగించి పోరాడాలని ఎస్సై పిలుపునిచ్చారు. నేతాజి 128వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఏబీవీపీ ధర్మారం నగర శాఖ ఆధ్వర్యంలో పరాక్రమ దివస్ ఉత్సవాలు నిర్వహించారు. మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటీష్ పాలకుల గుండెల్లో సింహం వలే నిద్రించారని తెలిపారు. నాకు రక్తాన్నివ్వండి, మీకు దేశాన్నిస్తాను అంటూ యువతలో స్వతంత్ర్య కాంక్షను రగిలించిన స్ఫూర్తిప్రధాతగా అభివర్ణించారు. జైహింద్ నినాదంతో నరనరాన దేశభక్తిని నింపి, అజాద్ హింద్ ఫౌజును స్థాపించిన నేతాజీ చరిత్రను ప్రతీ ఒక్కరు. తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ నగర కార్యదర్శి ఆకుల వంశీ ఎస్ ఎఫ్ ఎస్ రాష్ట్ర కో కన్వీనర్ ఓమేష్, కళాశాల ప్రిన్సిపాల్ విద్యాసాగర్ సార్, నాయకులు అరవింద్, నాయకులు అఖిల, జశ్వంత్, మనోజ్, రఘు చందు,సంతోష్, అభినాష్, వంశీ, పిటి కళాశాల పెద్ద ఎత్తున విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

ఎండపల్లి ,ప్రభాత వార్త:



మండలం లోని చెర్లపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త పడిదం సత్తయ్య , భార్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది, విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్,గురువారం వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపీ, కార్యకర్తకు భరోసా నిచ్చారు, వీరి వెంట ఈ కార్యక్రమంలో మండల బారాస అధ్యక్షులు సింహాచలం జగన్, తెలంగాణ ఉద్యమ కారులు పడిదం వెంకటేష్ శానబండ బారాస అధ్యక్షులు గాథం భాస్కర్, బారాస నాయకులు,కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం లయన్స్ క్లబ్ వారు మైక్ సెట్ వితరణ

ధర్మారం ప్రభాతవార్త:



పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలంలో గురువారం రోజున నంది మేడారం ప్రాథమిక పాఠశాలకు ధర్మారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాలకు మైక్ సెట్ వితరణ ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థులు, లయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు టి రవీందర్ శెట్టి, కార్యదర్శి ఎండి ముజాహిద్దీన్, కోశాధికారి కట్ట రమేష్, కార్యవర్గ సభ్యులు సామల సత్యనారాయణ, ఏ చంద్రయ్య, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### అర్హులైన పేదలకు ఇచ్చిన హామీలు దక్కేదాకా

# సిఎం రేవంత్‌పై మా పోరాటం కొనసాగుతుంది

## గ్రామసభల్లో తేల్చి చెప్పిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సర కాలంగా అనాలోచిత విధానాలతో, ముందు, వెనుక చూడకుండా మొదటి నుండి కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతూ, రాష్ట్ర ప్రజానీకానికి తప్పుదారి పట్టించి, అడ్డదారిలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆనాడు ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ఈ రోజు వరకు ఏ ఒక్కటి అమలు చేయలేదని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేదాక, అరు ్హలైన పేదలందరికి ఆరు గ్యారెంటీలు అందేదాక బిఆర్ఎస్ పార్టీ తన పోరాటాన్ని సిఎం రేవంత్ రెడ్డిపై కొనసాగిస్తుందని గురువారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం వీణవంక మండలం చల్లూర్, జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామాలలో అధికారులకు చేతికి పువ్వు ఇచ్చి, నేలపై కూర్చోని తన నిరసనను తెలియజేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే ప్రజలు పలుమార్లు రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం, ఉచిత కరెంట్ కోసం, పెన్షన్ల కోసం, రైతు భరోసా, రైతు భీమా, ఉపాధి హామీ పథకాల కోసం, కళ్యాణలక్ష్మి కోసం, షాదిముబారక్ కోసం, గతంలో పెట్టుకున్న దరఖాస్తులను ప్రభుత్వం అధికార యంత్రాంగం ముందు చూపులేక, ఆన్‌లైన్ చేయకపోవడంతో పేద ప్రజలు మాటామాటికి వందలాది రూపాయలు ఖర్చు చేస్తూ, జిరాక్స్ సెంటర్‌ల వద్దకు తిరుగుతూ, నాయకుల చుట్టూ తిరుగుతూ దరఖాస్తు చేసుకున్నప్పటికి ఆర్థిక ఇబ్బదులకు గురవుతున్నారని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గ్రామసభల్లో అధికారులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. సిఎం రేవంత్ రెడ్డి చెబుతున్న మాటలకు, గ్రామస్థాయిలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలకు రాష్ట్ర వ్యాప్తంగా పొంతన లేకుండా పోయిందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టారు. రైతులకు రుణమాఫీ పేరుమీద ఇంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగానికి 50శాతం వరకు కూడా సక్రమంగా రుణమాఫీ జరగలేదని, ఒకవేళ జరిగినట్లు ప్రభుత్వం బుజువు చేసుకోదల్చుకుంటే రైతు రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేసారు. ఇప్పటికే రైతు భరోసా పథకాన్ని వానకాలం, యాసంగి కలిపి ఎకరానికి 15వేల రూపాయలు తక్షణమే రైతుల ఖాతాల్లోకి విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఎస్సి, ఎస్టిలకు 6లక్షల ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీలు ఇచ్చి ఇంత వరకు అమలు చేయలేకపోయారని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమని ఆయన తీవ్రంగా దుయ్యబట్టారు. అర్హులైన పేదలందరికి ఇండ్లు, రేషన్ కార్డులు అందజేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఇప్పటికి ఒక్కొక్క పేద కుటుంబం ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నారో... ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచించాలని ఆయన అన్నారు. ఎన్నికలకు ముందు 4000 పెన్షన్ ఇస్తానన్న సిఎం రేవంత్ రెడ్డి, యడాది గడిచిన ఇంత వరకు దాని ఊసెత్తలేదన్నారు. ఆరు గ్యారెంటీలపై నిర్థిష్టమైన అమలు చేసే విదానం లేక ఈరోజు వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మరోసారి మోసం చేయడానికి త్వరలో రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, మరోమారు ప్రజలను మోసం చేయడానికి కుట్రలు పొందుతుందని కౌశిక్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. మహిళల కోసం హామీలిచ్చిన మహాలక్ష్మి పథకాన్ని ఇంత వరకు అమలు చేయకపోవడం దురదృష్టకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సొమ్మును దుర్వినియోగం చేయడం ఆపాలని, రైతులు, రైతుకూలీలు, పేదలు మహిళల సమస్యలను పట్టించుకుని, గ్రామాల వారిగా పరిష్కరించుకోవాలని లేనిపక్షంలో పోరాటాలను ఉదృతం చేస్తామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గ్రామసభల్లో హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు మాజీ మార్కెట్ చైర్మన్ వాల బాలకిషన్ రావు, పిఎసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, మాజీ సర్పంచ్ రాజారాం, మొలుగు దీలిప్, సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి మాడ వనమాల సాధవరెడ్డిలతో పాటు పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసి, అధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

# త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్‌ల ప్రారంభోత్సవం

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- నూతన పోలీస్ స్టేషన్ భవనాలను పరిశీలించిన సిపి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



త్వరలోనే నూతన పోలీస్ స్టేషన్‌ల ప్రారంభోత్సవం జరుగుతుందని రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ అనారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలో నూతనంగా మహిళా పోలీస్ స్టేషన్, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎలిగేడు పోలీస్ స్టేషన్‌ల ఏర్పాటును ముఖ్యమంత్రి ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వం జీవోను కూడా విడుదల చేసింది. ఇందులో భాగంగా నూతన పోలీస్ స్టేషన్‌ల ఏర్పాటుకు భవనాలు, స్థలాలను రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ పెద్దపల్లి డిసిపి చేతన, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ కోసం వ్యవసాయ మార్కెట్‌లో, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ కోసం బంధంపల్లిలో ప్రాథమిక పాఠశాల భవనం ప్రతిపాదించడం జరిగిందని, పెద్దపల్లి ట్రాపిక్ పోలీస్ స్టేషన్ కోసం ఇప్పుడున్న పోలీస్ స్టేషన్ కొనసాగుతున్న భవనం, అదేవిధంగా ఎలిగేడు పోలీస్ స్టేషన్ కోసం పాత తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలీస్ స్టేషన్‌లకు అనుగుణంగా మార్పులు చేస్తూ పునరుద్ధరణ పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎసిపి జి.కృష్ణ, ట్రాఫిక్ ఎసిపి నర్సింహులు, పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐలు లక్ష్మణ్ రావు, జూలపల్లి ఎస్ఐ సనత్ కుమార్, సుల్తానాబాద్ ఎస్ఐలు శ్రావణ్ కుమార్ తదితరులున్నారు.

# స్కానింగ్ సెంటర్లు నిబంధనలు అనుసరించి నిర్వహించాలి

**డిఎంహెచ్ఓ రజిత**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

సిరిసిల్ల జిల్లాలోని స్కానింగ్ సెంటరునిబంధనల ప్రకారం నిర్వహించాలని అన్నారు. గురువారం జిల్లా కార్యాలయంలో ని వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పి సి పి ఎన్ డి టి అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలో గల స్కానింగ్ సెంటర్లకు నిబంధన అనుసరించి నిర్వహించాలని స్కానింగ్ సెంటర్లో తనిఖీలు చేయాలని అధికారులకు సూచించారు. ఫామ్ ఎఫ్ ఆడిట్లను, స్కానింగ్ సెంటర్ల వివరాలను ఈ కమిటీ సమావేశంలో చర్చించి రేడియాలజిస్ట్ లచే స్కానింగ్ నిర్వహించాలని వారి యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని, నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహించే స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ అడ్వైజరీ కమిటీ సమావేశంలో గవర్నమెంట్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, పి ఓ ఎం ఎస్ ఎన్ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, డి జి ఓ శోభారాణి , ఎన్జీవో చింతోజ్ భాస్కర్, లీగల్ అడ్వైజర్ శాంతి ప్రకాష్ శుక్ల, రామాంజునమ్మ, ఝాన్సీ లక్ష్మి, హెచ్ఇ బాలయ్య తదితరులు పాల్గొన్నారు .



# పారా అథ్లెట్‌కు విహెచ్ఆర్ ఫౌండేషన్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం

**- గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా**

**కెటిఆర్ చేతుల మీదుగా అందజేత**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



వరంగల్‌కు చెందిన ఇంటర్నేషనల్ పారా త్రో బాల్ ప్లేయర్ కృష్ణవేణికి విహెచ్ఆర్ ఫౌండేషన్ లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించింది. త్వరలో జరుగనున్న ఆసియన్ గేమ్స్‌కు కృష్ణవేణి ఎంపిక కాగా, ఆమె పేదరికం వల్ల గేమ్స్‌లో పాల్గొనేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు ఆర్థిక చేయూత అందించాలని సోషల్ మీడియా ద్వారా చేసిన పోస్ట్‌కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందిస్తూ తప్పకుండా సహాయాన్ని అందిస్తామని భరోసా ఇచ్చారు. విషయం తెలుసుకున్న రామగుండం నియోజక వర్గ వాస్తవ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నేత, ఎన్ఆర్ఐ వ్యాళ్ల హరీష్ రెడ్డి విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయంను గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కెటిఆర్ చేతుల మీదుగా కృష్ణవేణి సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సహాయం అందించిన వ్యాళ్ల హరీష్ రెడ్డిని కెటిఆర్ అభినందించారు. సహాయం అందుకున్న కృష్ణవేణి వ్యాళ్ల హరీష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఫౌండేషన్ ప్రెసిడెంట్ వ్యాళ్ల రాంరెడ్డి ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందిస్తాం

**-ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్**

**ఎండపల్లి, ప్రభాతవార్త:**



ప్రజాపాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం అభ్యంతరాలు మరియు దరఖాస్తుల స్వీకరణ కొరకు గురువారం రోజున ఎండపెల్లి మండలం రాజారాంపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో ప్రభుత్వ విప్, ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల యొక్క ఫలాలను అర్హులైన పేదవారికి దక్కే విధంగా చూస్తాము తప్ప ఆర్థికంగా డబ్బులు ఉన్నవారికి ఎట్టి పరిస్థితుల్లో వర్తింపజేయమని, కొంత మంది లిస్టులో పేర్లు రాకపోతే మాకు ఇల్లు రావు, రేషన్ కార్డులు రావు అని భయాందోళనలకు గురి అవుతున్నారని, ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని లిస్టులో పేర్లు రాకపోతే గ్రామ సభలో దరఖాస్తులు చేసుకోవాలని, ఇటీవల మన రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్ లు, నియోజకవర్గంలో అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను పంపిణీ చేస్తామని ప్రకటించడం జరిగిందని, అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరే విధంగా స్వయంగా నేనే బాధ్యత తీసుకుంటామని, జంగానాల ప్రాజెక్టు ద్వారా కూడా ఈ ప్రాంత రైతాంగానికి సాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నానని, పాశిగామ వద్ద రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్స నిమిత్తం ఒక అత్యాధునిక సదుపాయాలతో వైద్య సిబ్బందితో ఒక ట్రామా సెంటర్ ను కూడా మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ని కోరడం జరిగిందనీ, అధికారులు కూడా ప్రతి ఒక్కరి దరఖాస్తులు తీసుకొని వివరాలు నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు, అవ్వ కు అండగా ప్రభుత్వ విప్ సమస్య పరిష్కారానికి హామీ గ్రామ సభలో ప్రజల నుద్దేశించి ప్రభుత్వ విప్ మాట్లాడుతుండగా ధరణి వల్ల భూ సమస్య ఏర్పడిందని, ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకు వెళ్ళగా వెంటనే పరిష్కారం దిశగా అక్కడే ఉన్న తహసిల్దార్ ను కోరడంతో, అవ్వ ముఖంలో ఆనందం వ్యక్తం చేస్తూ విప్ కి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ , గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, తహశీల్దార్ కడార్ల రవికాంత్, నాయబ్ తహశీల్దార్ ఎడ్ల అనిల్, మండల వ్యవసాయ అధికారి కామల్ల మహేష్, రెవెన్యూ పరిశీలకులు అన్వేష్, పలువురు అధికారులు, పీసీసీ కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలెందర్ రెడ్డి , గెల్లు శ్రీనివాస్, కాంగ్రెస్ యువజన విభాగం నియోజక వర్గ అధికార ప్రతినిధి గాజుల విజయ్, మాజీ సర్పంచ్ గెల్లు చంద్ర శేఖర్ యాదవ్ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,